సూర్య
www.suryaa.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 22 అక్టోబర్ 2024 : పేజీలు 8

# జవాన్ మృతదేహానికి మాజీ మంత్రి డిఎల్‌నివాళి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మావో యిస్టుల ఘాతకంలో అసువులు బాసిన కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గం బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామవాసి వీర జవాన్ కొడవటికంటి రాజేష్ మృతదేహానికి మాజీ మంత్రివర్యులు డాక్టర్ డిఎల్ రవీంద్రారెడ్డి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల దినోత్సవం రోజు ఇలాంటి దురదృష్టకరమైనటువంటి వార్త వింటానని అనుకోలేదని రాజేష్ కుటుంబీకులతో నాకు చాలా కాలం నుండి పరిచయం ఉందని ఒక నిబద్ధత కలిగినటువంటి జవాన్‌ను కోల్పోవడం దురదృష్టకరమని ఈ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని కుటుంబంలో వారి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన తెలియజేశారు వీరి వెంట వారి ముఖ్య అనుచరుడు మండల సీనియర్ నాయకులు ఎస్ఆర్ శ్రీనివాసులు రెడ్డి,పోలిరెడ్డి,బోలా శ్రీను, పెంచల్ రెడ్డి, గురయ్య పురుషోత్తం,రఘురామయ్య, శ్రీరాములు , సురేంద్ర పాల్గొన్నారు

# వైసీపీ నాయకులు శవ రాజకీయాలు మానుకోండి

## టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసులు రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామాంజనేయ నగర్ చెందిన దస్తగిరి అమ్మ అనే అమ్మాయిని అదే వీధికి చెందిన విగ్నేష్ అనే ప్రేమో న్మది చేతిలో మృతి చెందిన బాలిక తల్లిదండ్రులను సోమవారం కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి పరామర్శించి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకపక్క బిడ్డను కోల్పోయి ఆ కుటుంబం దుఃఖంలో ఉండగా వైసీపీ నాయకులు పరామర్శించిన అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో దాడులు ఎక్కువయ్యాయని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ నాయకులకు శవ రాజకీయాలు చేయడం పరిపాటిగా మారిందని ఆయన హితువు పలికారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సొంత నియోజకవర్గంలో చంపినప్పుడు, కర్నూలు జిల్లాలో ముస్లిం సోదరుడు వైసీపీ నాయకుల అరా చకంతో ఆత్మహత్య చేసుకున్నప్పుడు, కరోనా సమయంలో మాస్కులు లేవని అడిగినందుకు నడిరోడ్డుపై పోలీసుల దాడి చేసినప్పుడు వైసీపీ నాయకులకు కనపడలేదా అన్నారు. నాడు మీ ప్రభుత్వంలో దాడుల సంస్కృతి మా కూటమి ప్రభుత్వంలో సహించబోమని ఆయన హెచ్చరించారు. సంఘటన జరిగిన వెంటనే ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అధికారులను అప్రమత్తం చేసి ఎంతటి వాడైనా ఉపేక్షించేది లేదని కఠినంగా శిక్షించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. నిందితుడిని విగ్నేష్‌ను ఎక్కడ ఉన్నది ట్రేస్ అవుట్ చేసి అదుపులోకి తీసుకొని నిందితుడికి ఫాస్ట్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలాచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారని వారు తెలి పారు. సంఘటన జరిగిన వెంటనే పోలీస్ అధికారులు నిందితుని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారని, చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నంత 2లో

# కొత్త షాపుల్లో పాత మద్యం

- మద్యం ప్రియులకు నిరాశే
- రూ.99 క్వార్టర్ బాటిళ్ళు ఇప్పుడు కాదంట
- కోరిన బ్రాండ్లు అందుబాటులో ఎప్పుడో
- కూటమి ప్రభుత్వం హామీ ఓ నాటకం



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ప్రైవేటు మద్యం షాపుల్లో పాత మద్యం అమ్ముతుండటంతో మద్యం ప్రియులు నిరాశ చెందుతున్నారు. ప్రభుత్వం చెప్పినట్లుగా రూ.99కే క్వార్టర్ బాటిల్ దొరకటం లేదని మద్యం ప్రియులు ప్రతిచోట ఫిర్యాదు చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన షాపులలో తక్కువ ధరకు నాణ్యమైన మద్యం దొరుకుతుందని ఆశగా వెళ్లిన మద్యం ప్రియులకు నిరాశ మిగులుతుంది. కూటమి ప్రభుత్వం మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ టెండర్లు నిర్వహించి అన్నమయ్య జిల్లాలో 111 మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యక్తులు దక్కించుకున్న విషయం తెలిసిందే. 16వ తేదీ నుంచి ప్రైవేట్ వ్యక్తుల ఆధ్వర్యం లో మద్యం దుకాణాలు నడుస్తున్నాయి.

**రూ.99కే క్వార్టర్ ఎప్పుడో...**

కూటమి ప్రభుత్వం రూ.99కే నాణ్యమైన మద్యం అందిస్తామని చెప్పి ప్రైవేట్ మద్యం షాపులు తెరవడం జరిగింది. వారం రోజులు కావస్తున్నా ఇంత వరకు రూ.99 మద్యం రాలేదు. సిగ్నేచర్, నేపోలియన్ గ్రీన్, మేక్ డావెల్, కైరాన్ బ్రాండ్లు అందు బాటులో లేవు. గత ప్రభుత్వంలో ఉన్న బ్రాండ్లు ప్రస్తుత ప్రభుత్వంలో కూడా అమ్ముతున్నారు. నాణ్యమైన మద్యం ఎప్పుడు వస్తుందోనని మద్యం ప్రియులకు ఎదురు చూపులు తప్పడం లేదు. అంతే కాకుండా ప్రైవేట్ మద్యం షాపుల యాజమానులు ఈ నెల 26 నుంచి కొత్త ధరలు, అన్ని బ్రాండ్లు అందుబాటులోకి వస్తాయని చెబుతున్నారు. ఇది ఎంత వరకు నిజయో వేచి చూద్దాం.

**కూటమి హామీ ఓ నాటకం...**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు నాణ్యమైన మద్యం అందిస్తాం, అతి తక్కువ ధరలకు ప్రైవేటు 4లో

## విలేకరిని బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ, కలెక్టర్‌కు వినతి

3లో

## మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

4లో

# పోలీసు అమరవీరుల సేవలు స్ఫూర్తిదాయకం

## 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహమద్ ...ఎస్పి వి.హర్షవర్ధన్ రాజు





కడప, క్రైం, మేజర్‌న్యూస్ : శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం విధుల్లో ఉండే పోలీసు అధికారులు, సిబ్బంది సేవలు వెలకట్టలేనివని 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహమద్ కొనియాడారు. సమాజానికి వెన్నెముక లాంటి పోలీసులు లేకపోతే అరాచక శక్తులు విజృంభిస్తాయన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాల ను రక్షించే క్రమంలో ప్రాణాలు సైతం అర్పించారని, ప్రాణ త్యాగం చేసిన అమరులైన పోలీసులకు నివాళి అర్పించారు. సోమవారం నగరంలోని పోలీసు పెరేడ్ మైదానంలో నిర్వహించిన స్మృతి పెరేడ్‌కు 6వ జిల్లా అదనపు న్యాయమూర్తి షేక్ ఇంతియాజ్ అహమద్, జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు తో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ అదితి సింగ్‌మాట్లాడుతూ ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. సమాజంలో ప్రజల మాన, ప్రాణ, ధన ఆస్తులను కాపాడుతూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, 2లో

# పోలీసుల త్యాగాలు అజరామరం!

## శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసులందరికీ జోహార్లు... అమరవీరుల సంస్మరణ సభలో కలెక్టర్, ఎస్పీ





వార్త 8లో

# గండి క్షేత్రంలో టెంకాయలు, పూలదండల యజమానులు దందా

### దండ రూ.160 టెంకాయ రూ.50




చక్రాయపేట, మేజర్‌న్యూస్: రాయలసీమలో ప్రసిద్ధిగాంచిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంకు సంబంధించి టెంకాయలు పూల దండలు అమ్ముకోవడానికి దేవస్థానం నిర్ణయించిన ధర కంటే అధిక మొత్తంలో భక్తులకు విక్రయిస్తున్నారు. దేవస్థానం టెంకాయ ధర రూ. 35, పూలమాలలు రూ. 120 గా నిర్ణయించింది కానీ నిర్వాహకులు మాత్రం ఒక్క టెంకాయ ధర రూ.50లు ఒక పూలమాల ధర రూ.160లుగా తీసుకొని భక్తుల దగ్గర నుండి డబ్బులు గుంజుతున్నారు. దుకాణదారులు దేవస్థానం నిర్ణయించిన ధరలను ఎక్కడ ప్రచురించలేదు కనీసం ధరల బోర్డు కూడా లేకుండా దుకాణదారులు చెప్పిన రేటు ప్రకారమే అమ్ముతున్నారు ఎందుకని ప్రశ్నిస్తే మా రేటు ఇంతే అని దబాయిస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి ప్రతి ఒక్క దుకాణం బయట దేవస్థానం నిర్ణయించిన రేట్ల పట్టికతో ఫ్లెక్స్ బోర్డు ఏర్పాటు చేసేలా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# కూటమి ప్రభుత్వంతో గ్రామాల అభివృద్ధి

### తెదేపా మండల నాయకుడు పాముూరి బాలిరెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని చెన్నుపల్లె గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కొరకు పలు అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే ప్రారంభించి ప్రజలకు అనేక సౌకర్యాలు కల్పించి సిమెంట్ రోడ్లనుఏ ఏర్పాటు చేశారని కలసపాడు మండల నాయకులు పాముూరి బాలి రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ బి పంచాయతీ స్థానిక సర్పంచి నవీన్ సెక్రెటరీ సదాశివారెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవికుమార్ వెంకటేశ్వర వైన్ షాప్ యజమాని పాలకొలను రమణారెడ్డి, చెన్నుపల్లె మాజీ ఎంపిటిసి రోశయ్య రమణయ్య, రవి, రెడ్డి నారాయణ రెడ్డి సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైదుకూరులో టిడిపి సభ్యత్వ నమోదుపై శిక్షణ




మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు తెదేపా కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుకు సంబంధించి శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి టీడీపీ అధ్యక్షులు దాసరి బాబు, అన్నవరం సుధాకర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు హాజరయ్యారు.

# పులివెందులలో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

### పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా దివ్యాంగులకు ట్రాఫిక్ సిఐ హాజీవల్లి దుప్పట్లు వితరణ



పులివెందుల, మేజర్‌న్యూస్: ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వికలాంగుల నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, 1959 అక్టోబర్ 21న సముద్ర మట్టానికి 16 వేల అడుగుల ఎత్తున ఉన్న లడక్ ప్రాంతంలో, ఆక్సాయ్ చిన్ చైనా సరిహద్దులో, మంచు కొండల్లో, గడ్డకట్టే చలిలో చైనా మిలిటరీతో జరిగిన యుద్ధంలో కేవలం 21 మంది , భారత సైనికులు వందలాదిమంది చైనా సైనికులను నిలువరించి , మన భూభాగాన్ని కాపాడి శత్రువులను తరిమి కొట్టారని, ఈ ప్రయత్నంలో 10 మంది సీఆర్పీఎఫ్ పోలీసులు అమరుల య్యారని, వారి స్మారకార్థం ప్రతియేటా భారతదేశమంతటా, అక్టోబర్ 21 న, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీ అని, వారి త్యాగాలు అమూల్యమైనవని, అలాగే గతంలో కడప జిల్లాలో ఎస్పీగా పనిచేసిన దివంగత ఉమేష్ చంద్ర, డిజిపి వ్యాస్, కడప జిల్లాలో ఆర్ఎస్ఐగా పనిచేసిన నరసింహులు, ఎస్ఐ జగదీశ్వర్ తదితర పోలీసు అధికారులు విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయి అమరులయ్యారని, వారి త్యాగాలను ప్రతియేటా స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు నెట్వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, కార్యదర్శి సునీల్ , పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, మున్వర్ భాష లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు శవ రాజకీయాలు మానుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వరకు ఆడబిడ్డలపై దారుణాలకు వడగడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని ఆయన హెచ్చరిం చారు. అనంతరం విద్యార్థిని తల్లిదండ్రులకు టిడిపి ప్రభుత్వం అన్ని విధాల అన్ని విధాల ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. మీ కుటుంబంలోని అబ్బాయికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు నగదును అంద జేశారు. కార్యక్రమంలో బద్వేల్ టిడిపి సమన్వయకర్త రితిష్ రెడ్డి. బిజెపి నాయకుడు బుజ్జా రోసన్న. ఏసియన్ ఎండి రాగి మాను ప్రతాప్ కుమార్, సీనియర్ నాయకులు లాయర్ ప్రసాద్, టిడిపి నాయకులు జహీర్‌భాష, వడ్లపూడి నాగ భూషణం, మస్తాన్ బాబు నాయకులు పాల్గొన్నారు.

## పోలీసుల అమరవీరుల సేవలు స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి)

తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రజల కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం శ్రమిస్తున్నారని కొనియాడారు. జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని, 1959 అక్టోబర్ 21 న లడఖ్‌లో హాట్ స్ప్రింగ్స్ వద్ద పది మంది సి.ఆర్.పి.ఎఫ్ జవానులను అక్రమంగా భారత దేశ భూభాగంలోకి వచ్చిన చైనా దేశపు దళాలు బలిగొన్నాయని తెలిపారు. అమర వీరులైన వారి ప్రాణ త్యాగాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. జిల్లాలో విధినిర్వహణలో అమరులైన పోలీసు, హోమ్‌గార్డుల కుటుంబ సభ్యులకు జ్ఞాపికలు అందచేశారు. ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం నేర పరిశోధనలో ఉపయోగించే డాగ్‌స్క్వాడ్ బృందంలో ఇటీవల నూతనంగా చేరిన డయానా, రూబీలతో పాటు లూసీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి మురళీధర్, కడప డి.ఎస్.పి ఏ.వెంకటేశ్వర్లు, పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, మైదుకూరు డిఎస్పి రాజేంద్ర ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ హేమ కుమార్, ఆర్ఐ లు ఆనంద్, వీరేష్, శ్రీశైల రెడ్డి, శివరాముడు, టైటస్, ఆర్ఎస్ఐ లు, నగరంలోని సిఐలు, ఎస్ఐలు, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విధి నిర్వహణలో అమరులైన పోలీసు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఏడిఏ ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా సబ్సిడీ విత్తన శనిగ పంపిణీ

### లింగాల మండల వ్యవసాయ అధికారి రమేష్



లింగాల,మేజర్‌న్యూస్: లింగాల మండలంలోని పెద్దకూడాల బోనాల గ్రామ రైతు సేవ కేంద్రలలో జరుగుతున్న శెనగ విత్తన పంపిణిని పులివెందుల ఏ.డిఏ ప్రభాకర్ రెడ్డి మండల వ్యవసాయ అధికారి రమేష్‌తో కలిసి శెనగ విత్తన పంపిణిని పరిశీలించి రైతులకు సబ్సిడీ విత్తన నమోదు చేసుకున్న రైతులకు సబ్సిడీ సెనగలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సం దర్బంగా ఏడిఏ మాట్లాడుతూ మండలంలో ఇప్పటి వరకు 1128 మంది రైతులకు 1591.80 క్వింటాళ్ల శెనగలకు రైతులు నమోదు చేసుకొగా 631 క్వింటాళ్ల శెనగ విత్తనాలను పంపిణి చేయడం జరిగిందని అలాగే విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు కూడా పంట సాగు చేయాలనీ, విత్తనాలు తీసుకునేటప్పుడు కూడా రైతులు వేలిముద్రలు వేయాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో రైతు సేవ కేంద్ర ఇన్చార్జి మౌనిక, జగదీశ్వర్ రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ముద్దనూరులో మళ్లీ మొదలైన డెంగీ జ్వర లక్షణాలు

### పట్టణంలో ఇరువురికి డెంగి లక్షణాలు

ముద్దనూరు, మేజర్‌న్యూస్: ముద్దనూరు పట్టణంలోని ఎస్ వి గిరి కాలనీలో డెంగీ లక్షణాలు ఉండే జ్వరాలు మళ్లీ మొదలయ్యాయి. సోమవారం ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేసిన జ్వరపరీక్షల్లో మళ్లీ ఇరువురికి డెంగీ లక్షణాలున్న జ్వరాలు ఇద్దరికీ సోకినట్లు గుర్తించారు. దీంతో ముద్దనూరు పట్టణంలోని ఎస్వీ గిరి కాలనీలో మళ్లీ డెంగీ జ్వర లక్షణాలు ఉండే జ్వరాలు మొదలయ్యాయి. గతంలో ఎస్వీ గిరి కాలనీ కి సమీపంలో నివాసం ఉంటున్న వారికి డెంగ్యూ జ్వర లక్షణాలు ఉన్నట్లు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేసిన పరీక్షల్లో గుర్తించిన విషయం తెలిసిందే. అయితే అనంతరం ఇదే కాలనీలో మరో ఇరువురికి డెంగీ జ్వర లక్షణాలు ఉన్న జ్వరాలు సోకిన విషయం తెలిసిందే. ప్రస్తుతం సోమవారం మరో ఇరువురికి డెంగ్యూ జర లక్షణాలున్న జ్వరాలు సోకినట్లు ముద్దనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చేసిన పరీక్షల్లో గుర్తించారు. ఈ కాలనీవాసులను డెంగీ జర లక్షణాలు వదిలేటట్లు లేవన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ కాలనీలో ఎక్కువమంది కూలి పనులను చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. డెంగ్యూ లాంటి జ్వరాలు సోకితే ఆ జ్వరాలకు తగిన ఖరీదైన వైద్యం చేయించుకునే ఆర్థిక పరిస్థితి పరిస్థితి లేదు. ఇలాంటి , పరిస్థితుల్లో ఈ కాలనీలో జ్వరాలు విజృంభిస్తే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడవచ్చు అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సోంపల్లి ఘర్షణ కేసు నిందితులకు కౌన్సిలింగ్



ముద్దనూరు, మేజర్‌న్యూస్:ముద్దనూరు మండలంలోని సోంపల్లి గ్రామంలో ఆదివారం జరిగిన ఘర్షణ కేసుకు సంబంధించిన నిందితులకు ముద్దునూరు ఎస్సై మైనుద్దీన్ సోమవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని పరస్పరం ఘర్షణలకు దిగొద్దని ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పోలీసులు దృష్టికి తీసుకువచ్చి చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలన్నారు. అలా కాకుండా ఘర్షణలకు దిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం నిందితులను తాసిల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ముద్దనూరు ఎస్సై మైనుద్దీన్ వివరించారు.

# తాగునీటి సమస్య తీర్చాలని ఎంపీడీవోకు వినతి



సుండుపల్లె మేజర్ న్యూస్ మండల పరిధిలోని మాచి రెడ్డిగారి పల్లి పంచాయతీ నల్లగుట్టపల్లి యానాది కాలనీ లో గత నాలుగు నెలలుగా మోటార్ చెడిపోయి తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తాగునీటి సమస్య తీర్చాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేసినట్లు జిల్లా గిరిజన ఏపీ సి ఆర్పిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అమృనాయక్, సురేష్ నాయక్ వినతిపత్రం అంద జేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి తాగునీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపినట్లు తెలిపారు.

# విలేకరిని బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ, కలెక్టర్‌కు వినతి



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి పాత్రికేయులు న్యాయం పత్రిక విలేకరిపై అనుచిత వాక్యాలు చేసి బెదిరింపులు చర్యలకు పాల్పడిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కి, జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ కి తెలుగు జర్నలిజం ఫోరం తరపున వినతి పత్రాన్ని అందజేశారు. పాత్రికేయులు తెలియజేస్తూ శనివారం తెల్లవారు జామున అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న క్రమంలో మా న్యాయం దినపత్రిక జర్నలిస్ట్‌కి మట్టి లోడుతో ట్రాక్టర్లు ఎండిఓ ఆఫీస్ సమీపంలో ఎదురుపడగా ఆ ట్రాక్టర్లను ఫోటో తీసి పత్రిక వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేసినందుకు అక్రమ మట్టి ఎత్తుతున్న జెసిపి ఓనర్ వెంకటేష్ ఉదయం ఫోన్‌చేసి నీ కథ చూస్తానంటు, న్ను ఊర్లో తిరగనివ్వనని బెదిరించాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దీంతో వారు స్పందిస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూస్తామని, ఎవరైనా మీకు బెదిరింపు చర్యలకు పాల్పడితే వెంటనే తెలియజేయాలని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు

# నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

సుండుపల్లి మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం ఆరెమ్మ దేవాలయం నందు అరవింద కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణుల సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్ఆర్సిపి జిల్లా సంయుక్త కార్యదర్శి యర్రపు రెడ్డి ఆరం రెడ్డి తెలిపారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సుండుపల్లి మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కంటి ఆపరేషన్ చేసే రోగులకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించడం జరిగిందని ఎలాంటి ఫీజు చెల్లించడం అవసరం లేదని తెలిపారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన: ఎస్సై నవీన్




రైల్వే కోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు పట్టణంలోని శ్రీ వశిష్ట డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి రైల్వేకోడూరు ఎస్సై నవీన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వలన యువత వారి భవిష్యత్తును ఎంతగా ప్రభావితం చేస్తుందో వివరించారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఉండాలని యూత్ ప్రత్యేక శ్రద్ధతో వాటి జోలికి వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మాదకద్రవ్యాలను సామాజిక సందర్భాల్లో తిరస్కరించడం మంచిదని మాదకద్రవ్యా దుర్వినియోగంపై అవగాహన పెంచేందుకు గ్రామాలలో, సమాజంలో ఎలా మార్పులు తీసుకోవాలో తెలుసుకోవాలని ఎస్ఐ వివరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ రెడ్డీ శ్వర్ సురేష్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ బంజర భూములు పేదలకు పంచాలి: బికెఎంయు



పుల్లంపేట,మేజర్ న్యూస్ నిరుపేద గిరిజనులకు ప్రభుత్వ బంజర భూములు ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేయంయు) రైల్వే కోడూరు నియోజకవర్గ నాయకులు యం జయరామయ్య ఆధ్వర్యంలో పుల్లంపేట మండల రెవెన్యూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట సుమారు అర్థగంట సేపు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగినది, కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్యదర్శి సంఘం(బికేయంయు) అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి హాజరైనారు, ఈ సందర్భంగా పండుగోల మణి, ఎం జయరామయ్య మాట్లాడుతూ రంగంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న కరివేపాకు రాచపల్లి ఎస్టీకాలనీ నివాసులకు దాదాపు 30 నిరుపేద కుటుంబాల వారికి ఆ గ్రామ పక్కనే ఉన్న సర్వేనెంబర్ 585 లో దాదాపు 100 ఎకరాలు ప్రభుత్వ బంజర భూముల్లో ప్రతి కుటుంబానికి మూడు ఎకరాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, లేనిపక్షంలో వచ్చే సోమవారం నుండి స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట సామూహిక నిరాహార దీక్షలు చేపడతామని వారు హెచ్చరించారు, తహసిల్దార్ వెంటనే స్పందించి ఈ వారం లోపల ఆ భూమిని పరిశీలించి స్థానిక గిరిజన కాలనీవాసులకు ఆ భూమిని కేటాయిస్తానని ఆయన హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని విరవించుకోవడం జరిగినది, ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరమణ, కృష్ణవేణి, ఓబులవారిపల్లి మండల కార్యదర్శి మల్లిక రమణయ్య, శివ, నరసింహులు, కరింపాక రాశి పల్లి గిరిజనులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న మద్యం షాపులను తొలగించాలి సీపీఐ



రైల్వేకోడూరు, మేజర్ న్యూస్ సిపిఐ రైల్వే కోడూరు సమితి ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న తిరుమల వైన్, కోడూరు వైన్, కోడూరు క్వాలిటీ వైన్ షాపులను వెంకనే తొలగించాలని స్టేట్ బ్యాంకు నుండి 1000 మంది స్టూడెంట్ తో ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం ముట్టడించి తాసిల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, కోడూరు మండల కార్యదర్శి రాజశేఖర్ మాట్లాడుతూ వైయస్సార్ సర్కిల్ నుండి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ఆర్ఎస్ రోడ్‌లో వేలాదిమంది ప్రజలు ప్రయాణిస్తారని విద్యార్థులు అధిక సంఖ్యలో వైన్ షాప్స్ ఉన్న ప్రదేశం నుండే వాళ్ళ కళాశాలకు వెళ్లాలని అక్కడ వైన్‌షాప్స్ ఉండడం ద్వారా విద్యార్థు లకు ఇబ్బందికరంగా ఉంటుందని అవాంఛనీయ సంఘటనలు జరిగేందుకు దోహద పడుతుందని, వైన్‌షాప్స్ వెంటనే తొలగించాలని విద్యార్థినీ జీవితాలతో చెలగాటం ఆడద్దని వాటిని వెంటనే తొలగించకపోతే రోడ్లను దిగ్బంధం చేస్తా మని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శులు మణి, టి కృష్ణ చైతన్య మండల సహాయ కార్యదర్శి వినయ్. నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రసాద్ ఎంజయ రామయ్య. ఓబులవారిపల్లి వ్య.కా.సంఘం మండల కార్యదర్శి కె వెంకటరమణ. అధ్యక్షులు ఎం వెంకటరమణ, నాయకులు ఎం రాజేశ్వరి పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప



సిద్దవటం మేజర్ న్యూస్ పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేనిదని 11వ ఏపీఎస్పీ బెటాలియన్ ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప తెలిపారు. బెటాలియన్‌లో సోమవారం జరిగిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవానికి ఇంచార్జ్ కమాండెంట్ డి. నాగేశ్వరప్ప ముఖ్య అతిధిగా విచ్చేసి బెటాలియన్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అమరులైన పోలీసు వీరులకు ఘనంగా నివాళులను అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ సరిహద్దులలో పర్వతశ్రేణులు, మంచు కొండలు వంటి క్లిష్ట పరిస్థితులు ఉంటాయని, అయినప్పటికీ మన జవానులు దేశ రక్షణలో నిరం తరం మునిగి ఉంటారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉందన్నారు. పోలీసులు ఇతర రక్షణ విభాగాలలో భారతదేశం అంతటా ప్రాణాలకు తెగించి దేశ రక్షణలో భాగంగా ఉన్నారన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో 11వ ఏపీఎస్పీ బెటాలియన్‌కు చెందిన శామ్యూల్, రమేష్ ప్రాణాలు కోల్పో యి అమరులయ్యారని వారితో పాటుగా ఈ ఏడాది దేశవ్యాప్తంగా అమరులైన 216 మంది పోలీసు అమరవీరులు అందరికీ జోహార్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు థియోఫిలాస్, ఆర్.ఐలు అలీబాష, కే.వి.రమణ, సి.ఆర్.కే రాజు, టి.శ్రీనివాసరావు, గోవిందరాజు, రేంజర్ కళావతి, బెటాలియన్ యూనిట్ ఆసుపత్రి వైద్యధికారి దివ్యారాణి, ఆర్.ఎస్.ఐలు బెటా లియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యను పరిష్కరించాలని వినతి



రైల్వేకోడూరు మేజర్ న్యూస్ (రూరల్) రైల్వే కోడూరు మండలంలోని వివి కండ్రిక గ్రామం నందు మైనింగ్ చేయాలనే ఉద్దేశంతో సకల ప్రభుత్వ నిబంధనలను చేపట్టి మైనింగ్ 200 ఎకరాలలో తవ్వకాలు ప్రారంభిస్తే అప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు 22 సంవత్సరాలు పలు రెవెన్యూ అధికారుల లీలలతో తాను ఆర్థికంగా పూర్తిగా చితికిపోయినట్లు కోడూరు పట్టణానికి చెందిన గద్దలరేవుపల్లి కృష్ణంరాజు సోమవారం రైల్వేకోడూరు తాసిల్దార్ మెహ బూబ్ చాంద్‌కు వినతి పత్రాన్ని అందజేసి, విలేకరుల వద్ద విలపించారు. అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి నుండి ఇప్పటివరకు నలుగురు ముఖ్యమంత్రులు మారారని అందరికీ వినతులను తెలియజేసిన ఏ ఒక్కరు తనకు సహాయం చేసే ధోరణే లేకుండా పోయిందని అన్నారు. ఈ భూముల్లో మైనింగ్ కోసం తన యావదాస్తుని ఖర్చు చేసి ఎటువంటి వ్యాపారం చేయలేక పూర్తిగా కుదిలి పడిపోయానని అన్నారు. అప్పట్లో తనకు కేటాయించిన 300 ఎకరాలలో అప్పటి రెవెన్యూ అధికారులు రాజకీయ నాయకులు కుమ్మక్కై ఎస్సీ ఎస్టీలకు పట్టాలు ఇచ్చి 20 సంవత్సరాలు మామిడి చెట్లను సాగు చేస్తున్నారని, ఇక తనకు ఏమి చేయాలో దిక్కుతోచక ప్రస్తుతం రైల్వే కోడూరు నూతనంగా వచ్చిన తాసిల్దార్ కు వినతి పత్రాన్ని ఇచ్చానని అన్నారు. ముఖ్యంగా తన మైనింగ్ రెన్యువల్లకి ఎన్నో లక్షలు ఖర్చు చేశానని ఏ అధికారి తన బాధను అర్థం చేసుకోక, పలు రకాల ఇబ్బందులకు గురి చేశారని ప్రస్తుతం నూతనంగా ఉమ్మడి ప్రభుత్వం వచ్చిందని అయితే వారికి కూడా వినతి పత్రాలను అందజేసి న్యాయం చేస్తారని ఆశిస్తున్నానని, ప్రస్తుతం కోడూరు తాసిల్దార్ కు తన వినతి పత్రం అందజేశానని దీనిపై సమగ్రంగా విచారణ చేసి తప్పక న్యాయం చేస్తానని ఆమె అన్నట్లు కృష్ణంరాజు విలేకరులకు తెలిపారు.

# అక్రమ మట్టి రవాణాదారులపై చర్యలు తీసుకోవాలి



సుండుపల్లె మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా టి సుండుపల్లి మండలంలో గుర్రప్ప చెరువులో అక్రమ మట్టి రవాణా చేసిన జెసిబి వెంకటేష్ మీద తిమ్మసముద్రం గ్రామానికి చెందిన అభిషేక్ ఎమ్మార్వో ను కలిసి ఫిర్యాదు చేశారు.గౌరవ కోర్టు ఉత్తర్వుల ద్వారా స్పెషల్ రేట్ చెరువు కింద పూర్తి హక్కులు తమకు ఉండగా, అక్రమం మట్టిన రవాణా చేసిన వెంకటేష్ పై తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ దైవాదినంకు ఫిర్యాదు చేశారు. తప్పకుండా విచారించి చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలిపారు.

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదు : కలెక్టర్



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదిక ద్వారా అందిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదని అర్జీదారుల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని సమావేశ హాలులో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్తోపాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, ఆర్డీవో రంగస్వామి, ఎస్డిసి రామసుబ్బయ్య ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ఆన్లైన్ సిస్టంలో కూడా లాగిన్ అయ్యి ఫిర్యాదులను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమం పై ప్రభుత్వం చాలా ఫోకస్ పెడుతోందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యా దుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి అధికారు లందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరుశాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తుల వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకే పల్లె పండుగ



మదనపల్లె : గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకే పల్లె పండుగకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.మదనపల్లి నియోజకవర్గంలో వరసగా మూడో రోజు సీసీ రోడ్ల భూమి పూజ సంబరాలు కొనసాగాయి.ఎమ్మెల్యే షాజహాన్ బాషా మదనపల్లి గ్రామీణ మండలంలో 65 సిసి రోడ్లకు భూమి పూజలు నిర్వహించారు. ఉదయం 8 గంటలకే సిటిఎం కస్పాలో సిసి రోడ్లకు భూమి పూజ ప్రారంభిం చిన ఎమ్మెల్యే సిటిఎం-1లో చిన్నాయన చెరువుపల్లి, సిటిఎం క్రాస్ రోడ్డు పంచాయతీలో కొత్తపేట, అడ్డగింటివారిపల్లి, సోమలగడ్డ, దుబ్బిగానిపల్లి పంచాయతీలో ఎనుములవారిపల్లి, కొత్తవారిపల్లి పంచాయతీలో ఎదురు గుమ్మలపల్లి, పోతబోలు పంచాయతీ సిద్ధమ్మ గారిపల్లి,కొత్తగాండ్లపల్లి,బాలాజీ కాలనీ,ఇసుక నూతపల్లి, టి.ఎన్.ఆర్ కాలనీ, బసినికొండ, వలసపల్లి నవోదయ కాలనీ, కొత్తఇండ్లు, పెంచుపాడు ఈశ్వరమ్మ కాలనీ, కొత్తపల్లి పంచాయతీలలో 68 సీసీ రోడ్లకు ఎంపీపీ వెలుగు రెడ్డమ్మ చంద్ర, సర్పంచ్ ఆనంద పార్థసారథి, తెలుగుదేశం నేతలు ప్రభాకర్ రెడ్డి,రెడ్డి స్వామి, చల్లా నరసింహులతో కలసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఇందుకు నిదర్శనమే మదనపల్లి నియోజకవర్గంలో 6 కోట్ల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతోందని తెలిపారు. తట్టివారి పల్లి సచివాలయం వద్ద తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండాను షాజహాన్ భాష ఆవిష్కరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు శ్రీ రామరామాంజనేయులు, తెలుగుదేశం నాయకులు నాదెండ్లవిద్యాసాగర్, షంషీర్, పెంచుపాడు స్వామి, జెసిబి వేణు, రఘుపతి నాయుడు, ఒంటిమిట్ట శ్రీనివాసులు, ప్రసాద్నాయుడు, సహదేవనాయుడు, జయరామ్యాదవ్, రామాంజులు, తిమ్మరాయుడు తెలుగు యువత మండల అధ్యక్షుడు వెంకట రమణ యాదవ్, రాయచోటి శశికుమార్, సర్పంచ్ ప్రభాకర్, జెసిబి మధు, ఉత్తమ్ రెడ్డి, నాగరాజలక్ష్మీపతి, మహేష్, నాయిబ్రాహ్మణ సంఘం మంజునాథ్, సాజిద్, నిషాఅహ్మద్, రాజు, చలపతి, శ్రీనివాసులు, లక్ష్మన్న, చుక్కా విజయ్కుమార్, శ్రీరామ వినోద్, నవీన్చౌదరి, పెరవలి మధు, సురేంద్రా రెడ్డి, హరి బాబు, మల్లికార్జున,రెడ్డి రాయల్, గురునాథ్ యాదవ్, నాగమణి పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

## వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫ్లమయిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ గడికోట శ్రీకాంత్రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. నాలుగు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో 74 సంఘటనలు జరగడం శోచనీయమన్నారు. నందికొట్కూరు సంఘటన, పిఠాపురం అంశం నుంచి అత్తాకోడళ్లను మానభంగం చేసిన సంఘటన, పుంగనూరు, బద్వేలు సంఘటనలు దారుణంగా ఉన్నాయన్నారు. సంఘటన జరిగిన వెంటనే నిందితులను పట్టుకుంటామని ఒక స్టేట్మెంట్ ఇచ్చేసి కంటితుడుపు చర్యగా మాట్లాడేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరచి మహిళల భద్రత విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎక్కడా మానభంగాలు, అత్యాచారాలు జరగకుండా, ప్రజలకు ధైర్యం, నమ్మకం కలిగేలా కఠిన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. బద్వేలు సంఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. పోలీసులకు రాజకీయ నాయకులు పూర్తి స్వేచ్ఛను అందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఐ.ఎస్.టి.ఈ అవార్డులకు మిట్స్ విద్యార్థుల ఎంపిక



కురబలకోట, మేజర్న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇనిస్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ విద్యార్థులు) రాష్ట్రస్థాయి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ.ఎస్.టి.ఈ - 2024) అవార్డులకు ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. బి.టెక్ ఈఈఈ చదివిన కాగితి భార్గవికు బెస్ట్ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీ రింగ్ విద్యార్థి-2023 అవార్డు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ చదివిన కార్తీక్ కోవిలకు బెస్ట్ స్టూడెంట్ ఇన్నోవేటర్-2023 రాష్ట్ర అవార్డులకు ఎంపికయినట్లు ఆయన అన్నారు. విద్యార్థులు ప్రతిభను గుర్తించి ఈ అవార్డులకు విద్యార్థులను ఎంపిక చేసినట్లు ఆయన అన్నారు.రాష్ట్ర స్థాయి ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ.ఎస్.టి.ఈ - 2024) బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డును ఇదివరకే ప్రకటించారని,కళాశాలకు మొత్తం 3అవార్డులు లభించినట్లు ఆయన అన్నారు. ఈ అవార్డులను 25 అక్టోబర్, 2024న కర్నూలు లోని జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే అవార్డుల ప్రదానో త్సవంలో ఈ అవార్డును అందు కుంటారు. ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐ.ఎస్.టి.ఈ) ప్రతి ఏటా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులకు విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డులు ప్రకటిస్తారని, ఈ సంవత్సరానికిగాను 3అవార్డులను దక్కించుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తినాదెళ్ల, అధ్యాపకులు విద్యార్థులు ప్రిన్సి పాల్ డాక్టర్ సి.యువరాజ్ను, కాగితి భార్గవిని కార్తీక్కోవిలను అభినందించారు.

# విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీ



రాజంపేట, మేజర్న్యూస్ విద్యుత్ శాఖ డిపిఈ సూపర్డెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ బాబు వారి బృందం రాజంపేట డివిజన్ పరిధిలోని పుల్లంపేట మండలం రాజంపేట మండలంలో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీలలో బ్రిక్స్ ఇండస్ట్రీలో ఉన్న బోరుకు వ్యవసాయ కనెక్షన్లో నుంచి వాడుతుంటే కేసును నమోదు చేసినారు, మినరల్వాటర్ప్లాంట్స్ను క్యాటగిరి 2లో ఉండవలసి నవి కొన్నిచోట్ల కేటగిరి 3 కింద ఉన్నాయి. వీటిని కేటగిరి మార్చాలని అధికా రులు తెలిపారు. గృహములు వాణిజ్య సముదాయాల సర్వీస్లను పరిశీలించి విద్యుత్ చౌర్యం పై కేసులు నమోదు చేశారు. విద్యుత్సౌర్యంపై డివిజన్ ఆఫీస్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పరిచి కొన్ని ప్రదేశాలలో కొత్త విద్యుత్ కనెక్షన్లు మంజూరులో పోల్ నుంచి ఇంటి వరకు 30మీటర్ లోపల ఉంటేనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని, లేదంటే ఎస్టిమేట్ వేసి విద్యుత్ పోలుకు డబ్బు కట్టిన తర్వాత విద్యుత్ కనెక్షన్ మంజూరు చేయాలని అధికారులను ఆదేశించినారు. విద్యుత్ చౌర్యము చట్టరీత్యా నేరమని విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపినారు. సమావేశంలో విజిలెన్స్ ఈఈ రమేష్, రాజంపేట ఈ ఈ రాజశేఖర్ రెడ్డి, డిఈఈ సురేంద్రనాథ్ ఏఈలు పాల్గొన్నారు.

# కొత్త షాపుల్లో పాత మద్యం

(మొదటి పేజీ తరువాయి)

దుకాణాల ద్వారా అందిస్తామని హామీలు గుప్పించారు. కానీ ప్రస్తుతం నాణ్యమైన మద్యం లేదు, తక్కువ ధరలకు రాలేదు. ఇది అంత ఓ నాటకమని మద్యం బాబులు అంటున్నారు. ఎన్నికల ముందు చెప్పేది ఒక్కటి అధికారంలోకి వచ్చాక చేసేది ఒక్కటి అని పెదవి విరుస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన మద్యం ప్రియులకు ఇచ్చిన హామీలు హామీలుగానే ఉన్నాయి తప్ప అమలు కావడం ఎన్నడోనని వేచి చూడడం తప్ప మరొకటి లేదు.

**అందుబాటులో లేని ప్రధాన బ్రాండ్లు...**

కూటమి ప్రభుత్వంలో నూతన మద్యం పాలసీ విధానంలో మందు బాబులు కోరుకున్న ప్రత్యేక బ్రాండ్లు అందుబాటులో లేవనే విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా సిగ్నేచర్, కైరాన్, నెపోలియన్ గ్రీన్ వంటి ప్రత్యేక బ్రాండ్లు అందుబాటులో లేవని తెలుస్తోంది. గతంలో వైకాపా ప్రభుత్వంలో ఉన్న బ్రాండ్ల ధరలు కూటమి ప్రభత్వం అమలు చేయడం పట్ల మద్యం బాబులు పెదవి విరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం త్వరలో అంతర్జాతీయ మద్యం సైతం అందుబాటులోకి తెస్తామని చెప్పడం జరుగుతుంది. ప్రధాన మద్యం బ్రాండ్లను వదిలేసి, కేవలం కమిషన్ ఇచ్చే కంపెనీల బ్రాండ్లను మాత్రమే కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని మందుబాబులు విమర్శిస్తున్నారు.

**26 నుంచి మద్యం షాపులకు పర్మినెంట్ లైసెన్సు జారీ :**

ఈ నెల 16వ తేదీ నుంచి తెరిచిన ప్రైవేట్ మద్యం షాపులకు తాత్కాలికంగా లైసెన్సులు జారీ చేశారు. మద్యంషాపుల యాజమానులు బ్యాంకు గ్యారంటీ పత్రాలు సమర్పిస్తే ఈనెల 26వ తేదీన పర్మినెంట్ లైసెన్సు లు జారీ చేస్తారు. బడులు, విద్యాసంస్థలు, దేవాలయాలకు దగ్గరలో దుకాణాలు ఏర్పాటు చేయకూడదు. ఈ నిబంధనల న్నింటినీ ఖచ్చితంగా పాటిస్తున్నట్లు ఈ వారంరోజుల్లో అధికారులు ధృవీకరించుకున్న తర్వాతనే శాశ్వత లైసెన్సులు మంజూరు చేస్తారు.

**మద్యం షాపులకు దేవుళ్ళ పేర్లు పెట్టరాదు:**

మద్యం దుకాణాలకు దేవుళ్ళ పేర్లను పెట్టరాదని ఎక్సైజ్ శాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దేవుళ్ళ పేర్లతో దుకాణాలెట్టి మద్యం విక్రయాలు జరపడంపై గతంలో అనేక విమర్శలు వెల్లువెత్తాయి. పలువురు తమ మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతింటున్నాయంటూ ప్రభుత్వానికి పిర్యాదులు చేసారు. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ తాజా నిర్ణయం తీసుకుంది.

# నిత్యకళ్యాణం పచ్చతోరణంలా వెలిగొందుతున్న బత్యాల భవన్

## రూ. 5 వేలతో కళ్యాణం, రూ.1000లతో ఇతర కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు

రైల్వేకోడూరు, మేజర్న్యూస్ పట్టణంలోని శ్రీ గంగమ్మ తల్లి బత్యాల భవన్ కళ్యాణ మండపం ప్రారంభించి నేటికీ 15నెలలు జరిగింది. ఈ సమయంలో సుమారు 365 కార్యక్రమాలు పూర్తయిన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు సోమవారం ఇప్పటివరకు కళ్యాణ మండపంలో ఫంక్షన్లు జరుపుకున్న ప్రతి ఒక్కరిని ఆహ్వానించి ఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ స్థానిక మహిళల ప్రచారంతోనే కళ్యాణ మండపంలో ఇన్ని కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని స్థానిక మహిళ



లకు, కార్యక్రమాలు జరుపుకున్న 365 మంది కి ఆ గంగమ్మ తల్లి ప్రసాదంగా పసుపు కుంకుమ, రవికలు పంచడం జరిగింది. అమ్మవారి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బత్యాల భవన్ కళ్యాణ మండపంలో కార్యక్రమాలు జరుపుకున్న మాలాంటి సామాన్య ప్రజలు కూడా రూ.5000 లతో వివాహాలు, రూ.1000 లతో నిశ్చితార్థాలు, జన్మదినాలు, నామకరణాలు జరుపు కునేందుకు వెసులుబాటు కల్పించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్రాయుడుని శాలువా పూలమాలతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు కళ్యాణ మండపం ప్రారంభం నాటి నుండి నేటి వరకు కళ్యాణ మండపంలో అనేక శుభకార్యాలు జరుపుకున్న వారు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# బద్వేలులో ఇలాంటి దుర్ఘటన జరగటం చాలా బాధాకరం

## టిడిపి యువ నాయకుడు ప్రహ్లాద రెడ్డి



కలసపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గమైన బద్వేల్ పట్టణానికి కూత వేటుదూరంలో జరిగిన దుర్ఘటన పై బాధితుల కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని కలసపాడు మండల టిడిపి యువనాయకుడు చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, హోమ్ మంత్రి అనితమ్మ వెంటనే చర్యలు తీసుకోమని ఆదేశించడంతో బాధ్యులైన వారిపై మరణశిక్ష పడే విధంగా దర్యాప్తు చేయమని చెప్పారన్నారు,పోలీస్ అధికారులు నిందితుణ్ణి వెంటనే అరెస్ట్ చేసి, ఆధారాలు కూడా సేకరించి శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ డిపార్ట్మెంట్‌కు మా కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేసి కఠిన శిక్ష త్వరగా పడే విధంగా బాధితుల కుటుంబానికి సత్వర న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. బద్వేలు లో నేర ప్రవృత్తి కల యువకులపై పోలీస్‌లు కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి , ఎప్పుడు లేనిది ఈ మధ్య కాలంలో బద్వేలు కొంతమంది యువతలో నేర ప్రవృత్తి పెరుగుతుంది. పోలీసుల దృష్టికి ఇలాంటి వారు వస్తే ఉక్కుపాదంతో అణచి వేయండి ,ఏ రాజకీయ వత్తిళ్లకు లొంగవద్దు అని తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా కఠిన చర్య తీసుకోవాలని వారన్నా,, బద్వేలు ను ప్రశాంతంగా ఉంచడంలోను, మహిళల సంరక్షణలోను బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా న్యాయం చేస్తుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# పోరుమామిళ్లలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ

## దస్తగిరమ్మ మృతికి కారణమైన విగ్నేష్‌ను కఠినంగా శిక్షించాలి



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : బద్వేల్ పట్టణంలో ఇంటర్మీడియట్ చదువుతున్న మైనర్ బాలిక దస్తగిరమ్మపై అమానుషంగా పెట్రోల్ పోసి కాల్చి చంపిన నిందితుడు విగ్నేష్ ని కఠినంగా శిక్షించాలని సోమవారం పోరుమామిళ్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ఆర్టిసి బస్టాండ్ ఆవరణ వరకు మదర్ థెరిసా ఫౌండేషన్ చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ ప్రగతి శ్రీనివాస్, శ్రీరామసాయి సేవా సమితి చైర్మన్ కాటసాని వెంకటరెడ్డి ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన నిరసన ర్యాలీ కి ఉపాధ్యాయ సంఘం నేతలు పిల్లి రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, కేశవులు, మాజీ సైనికులు కెప్టెన్ రాముడు, మాజీ సైనికులు, మహిళ శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి సూపర్వైజర్ లక్ష్మీదేవి, హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు గంగన్న, ఫణిరావు, ముత్యాల ప్రసాద్, ప్రజా సంఘాల నాయకులు భైరవ ప్రసాద్, మస్తాన్, పాత్రికేయులు పి. గురివిరెడ్డి, శ్రీకాంత్, బాలస్వామి, ఓబయ్య లు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దస్తగిరమ్మ ను మరణానికి కారణమైన నిందితుడిని వెంటనే కఠినంగా శిక్షించాలని, ఆ శిక్ష వల్ల ఏ ఆడబిడ్డకు అన్యాయం జరగకుండా మరల ఇటువంటి అఘాయిత్యాలు పునరావతం కాకుండా చూడాలని కోరారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి వాటిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆడపిల్లలను చదివించాలంటే తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారన్నారు. గతంలో తెలంగాణలో జరిగిన ఎన్కౌంటర్ ఏపీలో జరిగినప్పుడే ఇలాంటి ఘటనలు మరల పునరావృతం కావన్నారు. అన్ని కేసులను పక్కనపెట్టి ఇలాంటి సంఘటనలకు స్పెషల్ కోర్ట్ ఏర్పాటు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, సర్పంచ్ కల్లూరి రమణారెడ్డి, మహిళలు, ప్రజా సంఘ నాయకులు, ఉపాధ్యాయులు, మాజీ సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తుల నిరసన తెలియజేశారు.

# బోనస్ రేటు పెంచాలి పాత కమిషన్ కొనసాగించాలి

## ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ ముందు ఏజెంట్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన



చెన్నూరు, మేజర్‌న్యూస్ : ఎల్ఐసి పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని, సమ్మర్ చూడు ఒక లక్ష రూపాయలు పాలసీలు కొనసాగించాలని, ఏజెంట్లకు ఇచ్చే పాతకమిషన్ కొనసాగించాలని ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ నందు లియాపి 1964 యూనియన్ పిలుపుమేరకు కడప బ్రాంచ్ అధ్యక్షుడు రాజోలు నిత్యానంద రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం ఒకటి నుండి రెండు గంటల వరకు నల్ల బాధ్యత ఏజెంట్లు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నిత్యానంద రెడ్డి మాట్లాడుతూ పాలసీదారుల వయసు 55 సంవత్సరాల 50 తగ్గడం వలన 51 నుండి 55సంవత్సరాల వయసు వారికి పాలసీ లేకుండా పోయిందని ఆ పాలసీలను కొనసాగించాలని, మినిమం లక్ష రూపాయలు సమ్మర్ చూడు పాలసీలను కొనసాగించాలని, పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని, ఏజెంట్లకు పాత కమిషన్ కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. లియాపి జిందాబాద్ అంటూ నినాదాలు, ఏజెంట్లు ఐక్యత వర్ధిల్లాలంటూ, బోనస్ రేట్లు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో లియాపీ నాయకులు చంద్రమోహన్ రెడ్డి, గంగిరెడ్డి వీరభద్రుడు, చీర్ల చెన్నయ్య యాదవ్, కొరివి శీను, గంగాధరయ్య, చంద్రశేఖర్ రెడ్డి, రామచంద్రుడు, ఆర్ మాధవి రెడ్డి,మల్లికార్జున , వెంక టేశ్వర్లు, నరసయ్య,మస్తానయ్య ,రవి. యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి

## జిల్లా ఇంఛార్జి కలెక్టర్ అదితి సింగ్

కడప కలెక్టరేట్,మేజర్ న్యూస్ : జిల్లా లోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో ప్రజలు వస్తారని అర్జీదారుల సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్క రించాలని అన్ని శాఖల అధికారులను ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ ఆదేశించారు సోమవారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార కార్య క్రమం జరిగింది ఇందులో ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ తో పాటు డిఆర్ఓ గంగాధర్ గౌడ్, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మి,లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు ఈ సందర్భంగా ఇంఛార్జి జిల్లా కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీ లించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.

# కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

## సీఎంఆర్ ఎఫ్ ద్వారా 10 లక్షల చెక్కుల పంపిణీ

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాం గోపాల్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కులం మతం ప్రాంతం తేడా లేకుండా ప్రజలకు సేవలు అందించాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు పనిచేయడం జరుగుతుందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గత కొద్ది రోజుల కిందట ఆరోగ్య పరిస్థితులపై ప్రభుత్వానికి సిఫారసు చేసుకున్న బాధితుల కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా దాదాపు పది లక్షల రూపాయల చెక్కులను శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నివాసంలో బాధితులకు చెక్కులను వారి చేతుల మీదుగా అందించారు. పులివెందుల నియోజకవర్గానికి చెందిన కాచర్ల రమీజా, చందుల కోటి రెడ్డి, రామిరెడ్డి పురుషోత్తం రెడ్డి, సన శృతిలయ, ఉమ్మినేని గంగి నాయుడు, లింగాల వెంకట రంగారెడ్డి, సౌమ్య కృష్ణయ్య, పందిళ్ళపల్లి నిహాల్ రెడ్డి, కొమ్మ లక్ష్మీ దేవి, మేకల దితేంద్ర కుమార్‌లు అనారోగ్యానికి గురై వివిధ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు. వీరందరికీ శాసనమండలి సభ్యులు, ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి దాదాపు పది లక్షల రూపాయల చెక్కులను మంజూరు చేయించడం జరిగింది. సోమవారం ఉదయం శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి బాధిత కుటుంబసభ్యులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తమకు డబ్బులు రావడానికి కృషి చేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# వీర జవాన్ కు అశ్రునివాళి అర్పించిన ఎంపీ, మాజీ ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ : ఛత్తీస్ ఘడ్ నారాయణపూర్ జిల్లా అబుజ్ మడ్ అడవి ప్రాంతంలో మావోయిస్టులు అమర్చిన ఐ ఈ డి బాంబు పేలుళ్లలో మృతి చెందిన కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలం పాపిరెడ్డి పల్లె గ్రామవాసి కొడవటిగంటి రాజేష్ పార్థివదేహానికి సోమవారం కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ వీరనారాయణరెడ్డి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ దేశ రక్షణలో భాగంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన వీర జవాన్ రాజేష్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని ఇలాంటి వీరులను కోల్పోవడం నిజంగా మన దురదృష్టమని జవాన్ కు భార్య ముగ్గురు చిన్న పిల్లలు ఉన్నారని వారికి తమ పార్టీ తరఫున అన్ని విధముల అండదండలుగా ఉంటామని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు జవాన్ రాజేశ్ మృతి పట్ల స్పందించి ఆ కుటుంబానికి ఎక్స్గ్రేషియా ప్రకటించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని మా పార్టీ తరఫున,జిల్లా వాసుల తరఫున ముఖ్యమంత్రి కి లేఖ రాయడం జరుగుతుందని వారు తెలియజేశారు మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి మాట్లాడుతూ జవాన్ రాజేష్ మృతి తమను తీవ్రంగా కలిసి వేసిందని దేశ రక్షణలో అమరుడైన రాజేష్ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు తెలిపారు వీరి వెంట వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ ఆర్టీసీ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి , మాజీ వ్యవసాయ సలహాదారుడు ప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ శంకర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బద్దెల శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచ్ లు కార్యకర్తలు నివాళులర్పించారు.

# నేడు జరగబోయే గ్రామ సభలో మాకు న్యాయం జరుగుతుందా..

## రచ్చుమారి పల్లె రైతుల ఆవేదన



పులివెందుల, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామ సభలో అయినా మాకు న్యాయం జరిగేనా అని రచ్చుమారి పల్లె రైతులు ఆవేదన వ్యక్తం చెదడం జరుగుతుంది. సందర్భంగా పత్రికాముఖంగా వారు తెలియజేస్తూ కొప్పల లక్ష్మిదేవి కొప్పలు వెంకట రామి రెడ్డి, కొప్పల వెంకటలక్ష్మి, లక్ష్మీరెడ్డి, కొప్పల అన్నపూర్ణ రాగపరెడ్డి కడవ జిల్లా, పులివెందుల మండలము, ఆర్ తుమ్మలపల్లి గ్రామ పంచాయతి, రచ్చుమర్రి పల్లి గ్రామానికి చెందినవారము, మేము వృత్తిరిత్యా వ్యవసాయదారులము. మాకు వారసత్వంగా సంక్రమించినటువంటి భూములు మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నాము. అయితే ఇదే సమయంలో మా గ్రామానికే చెందిన చీమల రామక్రిష్ణారెడ్డి, చీసుల రామాంజనేయరెడ్డి వెంకటస్వామిరెడ్డి అనువారు మా భూములైన సర్వే నంబరు 158- 7 (0.40 సెంట్లు), 160 -1 (0.66 సెంట్లు) మరియు 102-16, %చీ. చీూ% (0.14 సెంట్లు) వెరసి మెత్తం 1.20 ఎకరముల మా భూమిని వారి పేరుమీద ఆక్రమంగా రెవెన్యూ వెల్ల ల్యాండ్ నందు మార్పులు చేసి మా యొక్క భూములను దౌర్జన్యంగా 10 రికార్డులే తారుమారు చేసి వారి పేరుమీద మార్చుకోవడం జరిగింది. నూ భూములకు సంభందించిన రెవెన్యూ రికార్డులు వర్జినల్ రిజిస్టర్ డాక్యుమెంట 10, పాత పాస్ పుస్తకాలు, పన్ను రసీదులు చూపించిన అధికారులు స్పందించలేదు. పైన తెలిపిన సర్వే నంబర్లు 1956 నుంచి ఇది మాకు సంక్రమించినటువంటి వారసత్వపు ఆస్తి అని పేర్కొన్నారు. గత రెవెన్యూ అధికారి మాదవక్రిష్ణారెడ్డి తప్పుడు రికార్డ్లు సృష్టించి జమ్మలమడుగు ఆర్.డి.ఒ కి పంపించారు, జమ్మలమడుగు ఆర్.డి.ఒ పూర్తి విచారణ జరపకుండా, ఆదారాలను పరిశీలించకుండా 16-07-2022 రోజున ఆర్డర్ పాస్ చేయడం జరిగింది.. మాకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ జమ్మలమడుగు ఆర్.డి.ఒ ని సర్వే నెంబరు 182 మెత్తం విస్తీర్ణం 0.28 సెంట్లు రాశిన వుండగా మాకు 3.14 సెంట్లు భూమి మాకు 0.14 మా ప్రత్యర్థులకు వుండగా మా పాస్ పుస్తకాలలోని మా భాగంకి వచ్చిన 0.14 సెంట్ల భూమిని వారి పేరు మీద ఇవ్వమని ఆర్డ ర్లను ఎందుకు ఇచ్చారు అని అడిగితే సమాధానం చెప్పకుండా మాట దాటేస్తూ డివిజన్ మారింది కదా అని మీ పులివెందుల డివిజన్ లో చూసుకోండి అని చెప్తున్నారు. పులివెందులలో ఆడిగితే జమ్మలమడుగు డివిజన్లో అడగండి అంటున్నారు. కోద్ది రోజులు తిప్పుకొని, కడప జాయింట్ కలెక్టర్ కి ఆపిల్ చేసుకోండి అని అన్నారు. జె.సి దగ్గర విచారణ జరుగుతుండగానే గత రెవిన్యూ అధికారి మాధవక్రిష్ణారెడ్డి పైన తెలిపిన సర్వే నంబరు భూములను చీమల రామక్రిష్ణారెడ్డి, చీమల రామాంజనేయరెడ్డి %వా/శీ% వెంకటస్వామిరెడ్డి వారి పేర్ల మీద ఆన్లైన్ రెవెన్యూ వెబ్ల్యాండ్ నందు 22-10-2022 తేదీ న మ్యుటేషన్ చేసారు. మా భూములను ఆన్లైన్ లో మార్పు చేస్తున్నట్లు ముందుగా మాకు ఎటువంటి నోటీస్ లు ఇవ్వకుండా చేసారు. ఈ విషయం మాధవక్రిష్ణ ని ప్రశ్నించగా నా దగ్గర ఆర్డర్లు వున్నాయి అంటూ గట్టిగా మాట్లాడుతూ కావాలంటే నా పైన కేస్ పెట్టుకోండి బాధితులను బెదిరించడం జరిగింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ విషయాలపై స్పందించి మాకు న్యాయం చేయవలసిందిగా ఆవేదన వ్యక్తం చెందడం జరుగుతుందని తెలియజేశారు

# రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైంది

### విగ్నేష్ ను చట్టపరంగా ఉరితీయాలి
### ఆడబిడ్డల పై అత్యాచారాలు ప్రభుత్వానికి కనిపించవా
### పులివెందుల నియోజకవర్గం ఇన్‌చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మహిళలకు భద్రతే లేకుండా పోయిందని, ప్రేమ పేరుతో పెట్రోల్ పోసి నిప్పు పెట్టిన విగ్నేష్‌ను ప్రభుత్వం చట్టపరంగా ఉరితీయాలని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత మరి ఎంతైనా ఉందని పులివెందుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ధ్రువకుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బద్వేల్‌కి చెందిన విగ్నేష్ ఈ దారుణానికి వడి కట్టడం చాలా దుర్మార్గమన్నారు. దస్తగిరమ్మను చిత్రహింసలు చేసి పెట్రోల్ పోసి కాల్చిన నిందితుని బహిరంగంగా ఉరితీయాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న ఆడబిడ్డల పై అత్యాచారాలు ప్రభుత్వానికి కనిపించలేదా అని, ప్రతి తల్లిదండ్రులు చేస్తున్న ఆర్తనాదాలు కూటమి ప్రభుత్వానికి వినిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు రక్షణ కరువైందన్నారు. వరుస మానభంగాలు, దారుణమైన హత్యలతో ఆంధ్రప్రదేశ్‌ను అత్యాచార ప్రదేశ్‌గా మారిందని ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మంత్రి ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వేముల మండల అధ్యక్షుడు మాబు, సింహాద్రిపురం మండల నాయకులు శివ, పులివెందుల టౌన్ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలు చెక్కు అందజేసిన రితిష్ రెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: ప్రేమ ఉన్మాది చేతిలో అగ్నికి ఆహుతి అయిన దస్తగిరమ్మ కుటుంబానికి టిడిపి సమన్వయకర్త రితీష్ రెడ్డి లక్ష రూపాయలు చెక్కులు అందజేశాడు. బద్వేల్‌లో విగ్నేష్ పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో తీవ్రంగా గాయడిన ఇంటర్ విద్యార్థిని దస్తగిరమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన బాధను వ్యక్తం చేశారు. అనంతరం సమన్వయకర్త రితీష్ రెడ్డి బిజెపి నాయకులు బొజ్జ రోషన్న సోమవారం బాధిత కుటుంబానికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. వారు మాట్లాడుతూ బద్వేల్‌లో జరిగిన సంఘటన పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచారం వ్యక్తం చేశారు. ఘటన జరిగిన 24 గంటలలోపే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ కేసుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిందితుడిని అరెస్టు చేయడం జరిగింది. ఈ ఘటన పై దుష్ప్రచారాలు చేసి ఎలాంటి రాజకీయాలు చేయకండి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూస్తామన్నారు. కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బుజ్జా రోషన్నతో కలిసి ఆ కుటుంబాన్ని పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడంతో పాటు ఈ కేసులో వేగంగా విచారణ పూర్తి చేయడానికి అవసరమైతే ప్రత్యేక కోర్టులో ఫాస్ట్ ట్రాక్ విధానంలో ఈ కేసు విచారణ పూర్తి చేసి నేరస్తుడికి కఠిన శిక్ష పడేలా చూడాలని కోరడం జరిగింది. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ఉండేందుకు పోలీస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఇలాంటి సంఘటనలు పురా వ్రతం కాకుండా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపామన్నారు.

# ఖాసీం వల్లికి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం ప్రధానం



కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చింతలపల్లె ఎస్సీ కాలనీ స్కూల్ ఉపాధ్యాయుడు పోరుమామిళ్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు, జెవివి జిల్లా కార్యవర్గ సభ్యులు ఖాసీం వల్లికి సోమవారం విజయవాడలోని ప్రెస్ క్లబ్ నందు స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పసుపులేటిశంకర్, కన్నడ నటి పంకజల చేతుల మీదుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం అందజేశారు. ఈ అవార్డు ప్రధాన ఉత్సవ కార్యక్రమం అర్పిత సాహిత్య, సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ గణగళ్ల విజయకుమార్ ఆధ్వర్యంలో జరిగింది. విద్య, సామాజిక రంగాలలో ఖాసిం వల్లి చేస్తున్న కృషికి ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేశారు. విద్యార్థులను సెలవు దినాలలో గ్రంథాలయాలకు రప్పించి వారిలో పుస్తక పఠనాభిలాషను పెంపొందిస్తున్నందుకు గత ఏడాది జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉషారాణి, కార్యదర్శి అమీరుద్దీన్, డీఈవో రాఘవరెడ్డి ల చేతుల మీదుగా ఘన సన్మానం పొందారు. ఈ సందర్భంగా ఖాసిం వల్లి మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ఖాసిం వల్లికి జాతీయ అవార్డు ప్రదానం చేయడంపై జెవివి నాయకులు దేవదత్తం,ఇన్నయ్య,ఆఫ్రిది,దాదా పీర్, గఫార్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో మినీ గోకులం శంకుస్థాపన



లింగాల, మేజర్‌న్యూస్ : లింగాల మండలంలోని అక్కులుగారిపల్లి గ్రామం మరియు బోనాల గ్రామ పంచాయతీలలో పల్లె పండుగ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కింద మినీ గోకులం నిర్మించే గ్రామాలలో భూమి పూజ చేసి. ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎస్. శ్రీనివాసరెడ్డి, పరిపాలనాధికారి వి.లోకేశ్వరరావు, ఎ.పి.ఓ. ఎం . గంగరాజు, రైతు టీ. శివశంకర్ రెడ్డి, శివమూర్తి సురేంద్ర రెడ్డి, శ్రావణి, అంజనాదేవి, రైతులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

### ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ రఫీక్ పాషా



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: వాతావరణ మార్పుల వలన వివిధ రకాల సీజనల్ వ్యాధుల ప్రబలుతున్నాయని ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మలమడుగు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ రఫిక్ పాషా పత్రికా ముఖంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు గోరువెచ్చని వేడి నీళ్లు తీసుకోవడం చాలా శ్రేయస్కరం. వాతావరణ మార్పుల వలన మలేరియా, టైఫాయిడ్ , డెంగ్యూ వంటి జ్వరాలు ఎక్కువగా వ్యాప్తి చెందుతున్నాయి అని తెలియజేశారు. ప్రజలు తీసుకునేటువంటి ఆహార విషయాలలో జాగ్రత్తలు తీసుకోవాలని జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ , దూరం పెట్టాలని తెలియజేశారు.

## వన్ వేతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



రాజంపేట, మేజర్ న్యూస్ : ట్రాఫిక్ ఇబ్బందులు నివారించడానికి వన్ వే పెట్టడంతో రాజంపేటలో ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తిరుపతి నుంచి రాజంపేట మీదుగా కడపకు వెళ్లే బస్సులు పట్టణంలో నుంచి, కడప నుంచి తిరుపతి వెళ్లే బస్సులు రాజంపేట బైపాస్‌లో వెళ్లాలని పోలీసులు ఆర్టీసీ అధికారులు సూచించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆటోలో బైపాస్‌కి వెళ్లాలంటే, ఆటో బాడుగ ఎక్కువ అవుతుందని, పాత పద్ధతి పెట్టాలని ప్రయాణికులు పట్టణవాసులు కోరుతున్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్‌పై రాజకీయ వేధింపులు అరికట్టాలి




రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ రైల్వేకోడూరులో నూతన కూటమి ప్రభుత్వం, ఫీల్డ్ అసిస్టెంట్లను, తొలగించి, తమ వారిని పెట్టుకోవాలని, రాజ కీయ వేధింపులకు పాల్పడుతుందని, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్ర శేఖర్, మండల కార్యదర్శి పి.జాన్ ప్రసాద్, సోమవారం సిఐటియు ఆఫీసులో విలేకరుల సమావేశంలో ఆరోపించారు. రోజుకొక, ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగిం చాలని, తమ వారిని, పెట్టుకోవాలని, కూటమి నాయకులు అధికారులపై ఒత్తిడి తీసు కొస్తున్నారని, ప్రభుత్వాలు మారినప్పుడల్లా, ఉద్యోగం తొలగించడం, కొత్తవారిని పెట్టుకోవడం, రాజకీయ వేధింపులు చేయడం, సరైన కాదని తెలిపారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కోడూరు బుడుగుంటపల్లి దళిత మహిళా ఉద్యోగి, ఫీల్డ్ అసిస్టెంట్ పై ఎటువంటి అవినీతికి పాల్పడక పోయినా, తొలగించాలని అధికార పార్టీ కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు, జిల్లా ఏపీడిపై ఒత్తిడి తీసుకొస్తు న్నారని, ఇది ఆందోళన కరమైన విషయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాజకీయ కక్షలు ఉండవని, వేదింపులు ఉండవని ఓ పక్క ప్రకటిస్తే, కింది స్థాయి నాయకులు, దానికి భిన్నంగా పనిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, వంద రోజులు దాటిపోయిన, ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్నారు. బుడుగుంటపల్లి, ఫీల్డ్అసిస్టెంట్, తొలగింపు ఆలోచన, విరమించుకోకుంటే కూలీలతో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## వాలంటీర్లకు ప్రభుత్వం చేయూత అందించాలి



నందలూరు, మేజర్ న్యూస్: అన్నమయ్య జిల్లాలోని రాయచోటి కలెక్టరేట్ వద్ద అన్నమయ్య జిల్లా ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు వాలంటీర్ల సంఘం కూటమి ఎన్నికల్లో ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చిన హామీలు 4 నెలలు కావస్తున్న ఇంకా వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించకుండా రావలసిన బకాయిలు చెల్లించకుండా10000 జీతాల పెంపు వంటి హామీలు ఇంతవరకు ఏవి కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని వాలంటీర్లు వాపోయారు. వాలంటీర్లకు త్వరగా ఉద్యోగ భద్ర కల్పించి విధుల్లోకి తీసుకోవాలని అలాగే పేడ్డింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించి ఎన్నికల్లో హామీ ఇచ్చిన ప్రకారం వాలంటీర్ల జీతం 10 వేల రూపాయలు చేయాలని వాలంటీర్లు కలెక్టరేట్ వద్ద కలెక్టర్ కి వినతి పత్రం అందించారు. ఇందులో నందలూరు మండలం నుండి పెద్ద ఎత్తున వాలంటీర్లు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు వాలంటీర్స్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొనడం జరిగినది. వాలంటీర్లు సాయి కృష్ణ. సుబ్రహ్మణ్యం రెడ్డి, సూరి, సుధీర్ , కమల్, సతీష్, సుధా, జబివుల్లా, కమల్ భాష, ప్రకాష్, మహిళా వాలంటీర్లు ఉమామహేశ్వరి, స్వప్న, సుధారాణి, పావని, కవిత, అమ్ములు ఎల్లమ్మ వినిత, సుజిత, మాణిక్యమ్మ పాల్గొన్నారు.

## సులువైన విద్యాబోధనతో విద్యార్థుల్లో భయాన్ని పోగొట్టాలి

**- ఉపాధ్యాయులకు డాక్టర్ విఠలం శ్రీధర్ (ఇంపాక్ట్) అవగాహన**




మదనపల్లె, మేజర్ న్యూస్ : స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న అక్షర యజ్ఞం స్టడీ సెంటర్స్ టీచర్లకి డాక్టర్ విఠలం శ్రీధర్ (ఇంపాక్ట్) మోటివేషనల్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.టీచర్స్ అందరూ కూడా సునయాస పద్ధతులలో అక్షర యజ్ఞం పిల్లలకి ఎలా బోధించాలనే అంశాలపైన చక్కటి అవగాహన కల్పించారు. అనంతరం స్ఫూర్తి ఫౌండేషన్ డైరెక్టర్ మరపురి హేమ శేఖర్ మాట్లాడుతూ ఇలాంటి మోటివేషనల్ తరగతులు నేర్చుకొని పిల్లలకు మరింత సునయాసంగా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్ఫూర్తి ఫౌండేషన్ అక్షర యజ్ఞం ప్రాజెక్ట్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ స్వాతి చక్రపాణి మాట్లాడుతూ అక్షర యజ్ఞం ద్వారా ఎంతోమంది పేద పిల్లలకి ఉచిత విద్యను అందిస్తున్న వావిలాల తేజస్విని మరియు స్ఫూర్తి ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఉయ్యూరి శ్రీవ్యాల్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి సేవలను కొనియాడారు.ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లోని స్లమ్ ఏరియాలలో నిర్వహిస్తున్న అక్షర యజ్ఞం స్టడీ సెంటర్స్ పేద పిల్లలకు విద్యను ఉచితంగా అందించడంలో ఉపయోగపడుతున్నాయని పిల్లలు సునయాస పద్ధతులలో మ్యాథమెటిక్స్,స్పోకెన్ ఇంగ్లీష్,తూకాలు కొలతలు వంటివి ఎన్నో ప్రాక్టికల్ పద్ధతుల ద్వారా పిల్లలకు మరింత ఆహ్లాదాన్ని అందించి ఆటపాటలతో విద్యను బోధించడం చదువు పట్ల ఉన్న భయాన్ని పిల్లలకు దూరం చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండేషన్ అక్షర యజ్ఞం ప్రాజెక్టు సిబ్బంది, డాక్టర్ విఠలం శ్రీధర్,ఏపీడి స్వాతి, డైరెక్టర్ హేమ శేఖర్, ఇంచార్జ్ తేజవతి,కో-ఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి

**సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి**




కలికిరి మేజర్ న్యూస్ : పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని కలికిరి సిఐ రెడ్డి శేఖర్‌రెడ్డి కొనియాడారు. అక్టోబర్ 21 పోలీస్ అమర వీరుల సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కలికిరి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో కలికిరి పోలీస్ సిబ్బంది కలికిరి రైల్వే బ్రిడ్జి నుండి క్రాస్ రోడ్స్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ సోదరులు దేశం సరిహద్దుల్లోనూ, అంతరంగికంగా నిరంతరం రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ తమప్రాణాలు సైతం లెక్కచేయకుండా దేశ రక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, దేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ ప్రాణాలను సైతం దేశం కోసం అంకితం చేసిన జవాన్లకు పోలీసులకు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్సై మహబూబ్ బాషా, హెడ్ కానిస్టేబుల్ కొండప్ప, పోలీస్ కానిస్టేబుల్ సిద్దు, చైతన్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, శ్రీనివాస డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉరి వేసుకుని మహిళ ఆత్మ హత్య

మదనపల్లె క్రైమ్ న్యూస్ ఒంటరి జీవితంపై విరక్తిచెందిన ఓ మహిళ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు మదనపల్లె 2టౌన్ ఏఎస్ఐ రమణ తెలిపారు. పట్టణంలోని అమ్మచెరువు మిట్టలో కాపురం ఉండే గంగులమ్మ(45) భర్త పదేళ్ల క్రితం చనిపోవడంతో ఒంటరిగా జీవనం సాగిస్తోంది. దీంతో ఒంటరి జీవితంపై విరక్తి చెందిన ఆమె ఇంట్లో ఉన్న మోల్డింగ్ కమ్మికి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు గుర్తించి 2టౌన్ పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ రామ చంద్ర ఆదేశాలకు ఏఎస్ఐ రమణ ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహానికి పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**- ది మదనపల్లి జూనియర్ కాలేజీలో అవగాహన సదస్సు**




మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : పట్టణంలోని కదిరి రోడ్డు నందు గల శ్రీమదనపల్లి జూనియర్ కళాశాల నందు "సే నో టు డ్రగ్స్" పేరిట మదనపల్లె టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారిచే విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ గొల్లపూడి తిరుపతిరావు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రాన్నే కాక యావత్తు భారతదేశాన్ని మత్తు పదార్థాలు ఎలా నిర్వీర్యం చేస్తున్నాయో తెలియజేస్తూ డ్రగ్స్ లో వివిధ రకాలను గూర్చి,అవి పెద్దలకే కాక విద్యార్థుల మధ్య సైతం ఎలా చేర్చబడి వారిని డ్రగ్స్‌కు బానిసలుగా మార్చుతున్నాయో విశదీకరించారు.అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మదనపల్లి టౌన్ అపెక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు,బీటీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వై.ఎస్.మునిరత్నం ఈ డ్రగ్స్ బారినపడకుండా సమాజాన్ని కాపాడడం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్య లను గూర్చి వివరించారు. అనంతరం ఎన్.వై.కే ప్రతినిధి బండపల్లి సుభద్ర మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటికి అలవాటు పడితే భవిష్యత్తు అంధకారంగా మారుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి ఏవో గోపీనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి

**ఎంపీడీవో భానుమూర్తి రావు**

కలికిరి మేజర్ న్యూస్ : ప్రత్యేక ఆధార్ క్యాంపు సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి భానుమూర్తి రావు తెలిపారు. కలికిరి మండలంలో ఈనెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరుగు ఆధార్ సేవలను మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 22వ తేదీ అద్దెవారిపల్లి, 23వ తేదీ గుండ్లూరు, 24 25 తేదీలలో మహల్ నందు ఆధార్ క్యాంపులు నిర్వహించబడతాయని ఇందులో పేరు మార్పిడి, చరవాణి నంబర్లు మార్పిడి, చరవాణి నంబర్లు నమోదు, పుట్టిన పిల్లలకు ఆధారకార్డు తీయడం, 14 సంవత్సరాలు దాటిన వారికి ఆధార్అప్డేట్ చేయడం, చిరునామా మార్పు వంటి సమస్యలను మండలంలోని ప్రజలు ఆయా సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోతన సాహిత్య పీఠ అధ్యక్షునికి పురస్కారం





ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు పసుపులేటి .శివశంకర్కు సోమవారం విజయవాడలో అఖిలభారత తెలుగు సాంస్కృతిక సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ కల్చరల్ అవేర్నెస్ సొసైటీ ఆర్పిత సాంస్కృతిక సేవా సంస్థ ల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయనకు ఆంధ్ర రత్న గౌరవ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా ఆయన 24వ ఆత్మీయ ప్రధానోత్సవాల పురస్కారాలకు వెళ్లి తెలుగు భాషాభివృద్ధికి, విద్యార్థులలో వికాసం, వ్యక్తిత్వం, జాతీయ సమైక్యత, రాజకీయ లక్షణాలపై తన ఉపన్యాసాలతో ఉత్ప్రే ప్రేరణ కలిగించిన నేపథ్యంలో ఆంధ్ర రత్న గౌరవ పురస్కార సన్మానం అందుకొని సన్మానించబడ్డాడు. అద్భుతమైన ప్రసంగం చేయడం జరిగింది. మన దేశ సంస్కృతిలో తెలుగు నేలకు ఎంతో గొప్పతనం ఉందంటూ ప్రసంగించాడు. కన్నడ సినీ నటి పంకజ మాట్లాడుతూ ఇలాంటి ప్రసంగాల వల్ల కలలను పెంపొందించుకోవాలన్నారు. విజయవాడ కార్పొ రేటర్ సునీత, రాజమండ్రికి చెందిన సత్యనారాయణ, విజయ్‌కుమార్ సమావేశంలో ప్రసంగించారు. ప్రతిభ పాటవాలు కలిగిన 26 మంది కళా కారులను జ్ఞాపికలతో, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాకారులు పాల్గొన్నారు.

# పోలీసుల త్యాగాలు అజరామరం!



రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ : పోలీసుల త్యాగాలు అజరామరం అని, అమరవీరుల ధైర్యం నిబద్ధత అంకిత భావాల వలన సురక్షితమైన సమాజం నిర్మించబడిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు పెరేడ్ మైదానంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అమరులైన పోలీసు వీరులకు కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఘనంగా నివాళులను అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సీఆర్పీయఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి తమ ప్రాణా లు అర్పించారని, వారి ధైర్యాన్ని త్యాగాన్ని స్మరించుకోవడానికి, యూనిఫామ్ ధరించి, దేశానికి సేవ చేస్తున్న వారి సేవలను గుర్తించు కోవడానికి అక్టోబర్ 21న పోలీసు సంస్మరణ దినోత్సవంగా జరుపు కుంటున్నా మన్నారు. పోలీసు సంస్మరణ దినోత్సవం కేవలం మనం కోల్పోయిన పోలీసులకు సంతాపం తెలిపే రోజు మాత్రమే కాదని సమాజంలోని ప్రజలకు తమ ప్రాణాల కంటే ఎక్కువగా భద్రత కల్పిం చే వారి ధైర్యానికి, నిబద్ధతకు, అంకితభావానికి సెల్యూట్ చేసే రోజు కూడా అని ఆయన పేర్కొన్నారు. కోవిడ్‌పై పోరాడుతున్న సమయంలో పోలీస్ లేని సమా జాన్ని మనం ఊహించలేమని, ఆ సమయంలో వారు చేసిన నిర్విరామ కృషికి జోహార్లు తెలిపారు. అనంతరం ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు మాట్లాడుతూ పోలీసుఅమరవీరుల త్యాగనిరతికి ప్రతి సంవత్సరము అక్టోబరు 21వ తేదీన పోలీసు అమరవీరుల దినముగా పరిగణిస్తున్నామన్నారు. దేశభద్రత కోసం పగలనక, రేయనక, విధినిర్వహణలో ఉన్న కానిస్టేబుళ్ళు, అధికారులు విధులను విజయవంతంగా నిర్వహించడంలో భాగంగా వారు తమ ప్రాణ త్యాగాలను, సేవలను సింహావలోకనం చేసుకుంటూ సేవల అర్థాన్ని పరమార్థాన్ని గుర్తిస్తూ కొనియాడుట మన కర్తవ్యము అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో పోలీసుల వీరమరణాల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతూనే ఉందని, అయినప్పటికీ ధైర్యంతో పోలీసులు ముందుకు దూసుకు పోతూనే ఉన్నామన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, కరుడు గట్టిన మతోన్మాదం మితిమీరిపోతున్న ప్రస్తుత తరుణంలో పోలీసు వృత్తి ప్రాణాలతో చెలగాటం అని తెలిసి వాటిని లెక్కచేయక ప్రజాసేవలో నిమగ్నం అవుతున్నామన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మనమందరం కష్టపడి ప్రజా రక్షణలో నిమగ్నమై ప్రజల ఆస్తులను, వారి ప్రాణాలను కాపాడుతూ వారికి అవసరమైన ప్పుడు మనము ఉన్నాము అని వారికి భరోసా ఇచ్చినప్పుడే, అమరులైన పోలీ సులకు నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలు కోల్పోయి అమరులైన పోలీసులు అందరికీ జోహార్లు తెలిపారు. అనంతరం పోలీసు అమరవీరుల కు టుంబాలకు కుట్టుమిషన్లు, సైకిళ్లు కలెక్టర్, ఎస్పీ అందించారు. కార్య క్రమంలో అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిలోకేష్, రాజం పేట ఎమ్మెల్యే ఆకేపాటిఅమర్నాథ్‌రెడ్డి, మదనపల్లి సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్, రాయ చోటిఆర్డిఓ రంగస్వామి పాల్గొని అమరవీరులకు నివాళి అర్పించారు.

## వెలుగు సంస్థ చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ



మదనపల్లె, మేజర్ న్యూస్ : పట్టణంలోని అమ్మచెరువు మిట్ట వద్ద గల వెలుగు సంస్థ నందు వెంకట్రామి రెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన సతీమణి భారతి, కుమార్తె రెడ్డి సౌజన్య, అల్లుడు రెడ్డి శేఖర్ రెడ్డి వెలుగు సంస్థకు విచ్చేసి వెలుగు చిన్నారులను, వృద్ధులను ప్రేమతో పలకరించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వెలుగు సెక్రటరీ యం.ఉదయ్ మోహన్‌రెడ్డి వీరికి కృతజ్ఞతలు తెలియజేసి, మెమొంటోని అందజేశారు. దాతలు మాట్లాడుతూ ఎంతోమంది వృద్ధులు,చిన్నారుల ఆలనా, పాలన చూస్తున్న ఉదయ మోహన్‌రెడ్డి సేవలు అమోఘమని కొనియాడారు. కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, సోషల్ వర్కర్ గీత, ప్రిన్సిపాల్ లీనాకుమారి, వార్డెన్ స్వీటీ, వృద్ధులు, చిన్నారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి బోరు చుట్టూ వరి సాగు

### వరి సాగు ఉండడంతో మోటార్ రిపేర్‌కు అడ్డంకులు

### తాగునీటికి ఇబ్బంది పడుతున్న దళితులు



రామాపురం మేజర్ న్యూస్ : మండలంలోని చిట్లూరు హరిజన వాడకు చెందిన త్రాగునీటి స్కీమ్ బోరు చుట్టుపక్కల భూమి యజమానులు వరిమడి నాటడంతో స్కీమ్ బోర్ వరకు పోవడానికి చాలా ఇబ్బందిగా ఉంది. ఇటీవల ఆ స్కీం బోరు మోటర్ కాలిపోవడంతో మోటర్ రిపేర్ చేయడానికి అక్కడికి మిషన్‌లు మెకానిక్‌లు వెళ్లడానికి కుదరడం లేదు దీనివల్ల ఆ గ్రామ ప్రజలు గత వారం నుండి తాగునీటితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ స్కీం బోర్ లో నీళ్లు పుష్కలంగా ఉండినా భూ యజమాని వల్ల మాకు తరచు త్రాగునీటి సమస్య ఏర్పడుతోందని పలుమార్లు భూమి యజమానిపై రెవెన్యూ, పంచాయతీ అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి ఆ యొక్క బోరుకు దారి కల్పించి చిట్లూరు గ్రామ దళితవాసులకు త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని కోరుకుంటున్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

## దిశ చట్టం నిర్వీర్యం వల్లే దారుణం

### - కడప ఎంపీ అవినాష్ రెడ్డి

### విద్యార్థిని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ అవినాష్‌రెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోనిలో ని రామాంజనేయ నగర్ చెందిన విద్యార్థి ని శనివారం దస్తగిరి అమ్మ విగ్నేష్ అనే ప్రేమోన్మాది చేతిలో అగ్నికి ఆహుతికి గురై మరణించిన విద్యార్థిని కుటుంబ సభ్యులను సోమవారం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పరామర్శించారు. దస్తగిరి అమ్మ తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ నిం దితుడికి కఠినమైన శిక్షపడేంతవరకు వైయస్సార్సీపి పార్టీ కార్యకర్తలు మీకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువులో ఉన్నత ప్రతిభ కనపరుస్తూ ఎంతో ఉజ్వ ల భవిష్యత్తు ఉన్నటువంటి దస్తగిరి అమ్మ ప్రేమో నమ్మాది చేతిలో సజీ వ దహనం కావడం చాలా బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ దాడి ఘటనలో ప్రేమికుడు చేతిలో అగ్నికి ఆహుతి ఆయు మరణించిన విషయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందని అ న్నారు. ఇలాంటి సంఘటనలు కూటమి ప్రభుత్వంలో అధికమయ్యా యి అని అన్నారు. ఈ సంఘటన జరిగినప్పటి నుంచి తల్లిదండ్రులు తమ ఆడబిడ్డలను బయటికి పంపాలంటే భయాందోళనలకు గుర వుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దిశా చట్టం, యాప్ అమలు చేసి ఉంటే పది నిమిషాల్లో స్పాట్‌కి పోలీసులు వెళ్ళేవారని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన వెంటనే దిశా చట్టం యాప్‌ను నిర్వీర్యంచేయడం వలనే రాష్ట్రంలోఈ నాలుగు మాసాల్లో ఇలాంటి సంఘటనలు 74 జరిగితే ఈ ప్రభుత్వం ఏమి చేస్తోంది అని విమర్శించారు. గతంలో వైసీపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు జరగకూడదని సంకల్పంతో మా నాయకుడు అప్పటి ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రయోగాత్మకమైన దిశ చట్టం యాప్ ను ప్రవేశపెట్టాడన్నారు. ఆడబిడ్డల రక్షణ కోసం ఏర్పాటుచేసిన ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యం చేయడం బాధాకరమన్నారు.రాష్ట్రహోమ్ మంత్రి అనిత విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నీ చోట్ల సెక్యూరిటీ ఇవ్వలేం కదా అంటూ వెటకారంగా మాట్లాడుతున్నారు అన్నారు. హెూం శాఖ మంత్రిగా మహిళగా ఉండి విద్యార్థిని ప్రేమోన మ్మాది చేతిలో దారుణంగా అగ్నికి ఆహుతి మరణిస్తే ఇలాంటి వాక్యాలు దురదృష్టకరమని అన్నారు. మహిళల రక్షణ విషయంలో ఈ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించింది అని ఏపిలో అసలు శాంతి భద్రతలు ఉన్నాయా అని ఆడబిడ్డల తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి మేల్కొని వెంటనేదిశా చట్టం, యాప్‌ను అమలు చేసి ఆడబిడ్డల మాన ప్రాణాలు రక్షించాలని ఆయన తెలిపారు. మీకు ఎలాంటి అవసరం వచ్చిన వైసీపీ పార్టీ అన్ని విధాల అండదండలతో ఉంటుందని ఆయన భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి కూడా మాజీ చైర్మన్ సింగసాని గురు మోహన్ కడప జిల్లా ఆర్టీసీ మాజీచైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కరెంటు రమణారెడ్డి వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జవాన్ మృతదేహానికి నివాళులు అర్పించిన టిడిపి మండల అధ్యక్షుడు




బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : మావోయిస్టుల ఘాతకంలో మృతి చెందిన మండలం పాపిరెడ్డి పల్లె గ్రామవాసి వీర జవాన్ కొడవటికంటి రాజేష్ మృతదేహానికి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి నివాళులర్పించారు. పూజా శివయ్య యాదవ్ సాంబశివారెడ్డి, మేకల సుధాకర్, నాగయ్య, మండల తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రభుత్వ అండగా ఉంటుందన్నారు.

# ఉచిత బస్సు హామీ ఏమైంది?

## పిసిసి సభ్యులు అన్వర్ సూటి ప్రశ్న




పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : టిడిపి,జనసేన,బిజెపి పార్టీలు రాష్ట్ర మహిళలను నమ్మించి మోసగించడం అన్యాయం అని, అధికారంలోకి వచ్చేదానికి అనేక మోసపూరిత హామీలను ఇచ్చి మహిళలతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని విస్మరించడం చాలా బాధాకరమని పీసీసీ సభ్యులు అన్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల నుంచి మైదుకూరు వెళ్లే ఆర్టీసీ బస్సులో అన్వర్ కోటి మహిళలతో కలిసి అమగం పల్లె వరకు ప్రయాణం చేసి, ఉచిత బస్సు హామీని ఎప్పుడు నెరవేరుస్తారని! కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటక రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని, ఆ రాష్ట్రాల్లో అమలవుతున్న ఉచిత బస్సు పథకం మీరు చెప్పిన హామీల ప్రకారం ఎందుకు అమలు చేయడం లేదని ఆయన కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.గత ఎన్నికల సందర్భంగా, కూటమి పార్టీలు ప్రధానంగా మహిళలకు 3 హామీలు ఇచ్చాయని,అందులో ముఖ్యంగా ఉచిత బస్సు, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం లాంటి హామీలతో, మహిళలను నమ్మించి, కూటమి పార్టీలకు ఓట్లు వేసేటట్లు మోసం చేశారన్నారు. ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 4 నెలలు పూర్తయిన కూడా ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేనప్పుడు ఎందుకు వాగ్దానాలను ఇవ్వాలని ఆయన ప్రభుత్వంపై విమర్శలను గుప్పించారు.అధికారంలోకి వచ్చేందుకు అనేక వాగ్దానాలు చేసిన కూటమి పార్టీలు , అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించడం చాలా దుర్మార్గమని మీరు ఇచ్చిన ఉచిత బస్సు హామీని వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, వలి, ముజాహిద్, ఆసిఫ్ అలీ, సులేమాన్, మహబూబ్ మరియు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యం

## వినియోగదారులకు సహకరించని అధికారులు




పులివెందుల,మేజర్‌న్యూస్: పులివెందుల పోస్ట్ ఆఫీస్ అధికారుల నిర్లక్ష్యం సరైన సమాచారం పోస్ట్ ఆఫీస్ అధికారులు అందించడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేయడం జరుగుతుంది వినియోగదారులు పేర్కొన్నారు. వివరాల్లో కెళితే సోమవారం పులివెందుల పోస్ట్ ఆఫీస్ లో వినియోగదారులు తగిన సమాచారం కోసం పోస్ట్ ఆఫీస్‌లో రిజిస్టర్ పోస్టులు చేస్తే రిజిస్టర్ పోస్ట్ చేసినందుకు సాక్ష్యంగా అక్నాలెడ్జ్మెంట్ పోస్ట్ ఆఫీస్ లో ఇస్తారు పోస్ట్ కూడా సంబంధిత అడ్రస్ కు చేరిన తర్వాత అవతల వ్యక్తి పోస్ట్ తీసుకున్నాడా లేదా అన్నది మెసేజ్ రూపంలో తిరిగి మరొక అక్నాలెడ్జ్మెంట్ రిజిస్టర్ పోస్ట్ చేసిన వినియోధారానికి పోస్ట్ ఆఫీస్ అధికారులు అంద చేయాలి ఇది రిజిస్టర్ పోస్టు విధి విధానాలు, కానీ పులివెందులలోని కొంతమంది పోస్ట్ ఆఫీస్ లోనే అధికారులు ఒక వినియోదారుడు వెళ్లి నేను రిజిస్టర్ పోస్ట్ చేశాను వారికి రిజిస్టర్ చేరిందా లేదాచేరింటే నాకు అక్నాలెడ్జ్మెంట్ ఎందుకు రాలేదని పోస్ట్ ఆఫీస్ లోని అధికారులను అడిగితే వస్తే వస్తుంది లేకపోతే లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అంతేకాకుండా ఇటువంటి నిర్లక్ష్యపాధికారుల మీద శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అవసరమైతే న్యాయ పోరానికి ఆ వినియోగదారుడు సిద్ధమైనట్టు సమాచారం ప్రజలు కట్టే టాక్స్ తో జీతాలు తీసుకుంటూ ప్రజలకు సరైన సమాచారం అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పట్ల అధికారుల మీద ప్రభుత్వం శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా పెదవి విరుస్తున్నారు.

# కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమం




కలసపాడు, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని వరికుంట్ల యస్.టి. కాలనీలో సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలే ఆధారమన్నారు. ప్రకృతిని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి మనిషి మీద ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితకాలంలో పది మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పుట్టిన రోజు, పెళ్ళి రోజు వంటి సందర్భాల్లో మొక్కలు నాటి ఈ సమాజానికి కానుకగా ఇవ్వడం అలవరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, పర్యావరణ ప్రేమికుడు రత్నాకరం రంగరాజు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షునిగా మాదన విజయ కుమార్ ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక



గోపవరం, మేజర్‌న్యూస్ : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) కడప జిల్లా అధ్యక్షునిగా మాదన విజయ కుమార్ ఎన్నికయ్యారు. ఆదివారం కడప పట్టణంలోని యుటిఎఫ్ భవన్ లో జరిగిన యుటిఎఫ్ జిల్లా స్వర్ణోత్సవ మహాసభలలో విజయ కుమార్ ను జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం ఇది ఐదవసారి. విజయ కుమార్ ఉపాధ్యాయునిగా ఉంటూ ఉపాధ్యాయ ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. విద్యార్థి దశ నుండే విద్యార్థి సంఘ నాయకునిగా ఉంటూ విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశారు. ఆయన ప్రస్తుతం ఉపాధ్యాయ సంఘాలకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) కు కడప జిల్లా చైర్మన్ గా కూడా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక వర్గాలు ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయని, కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ ప్రభుత్వ విద్యా రంగాన్ని పతనం చేస్తున్నాయని ఆరోపించారు. పాలకులు నూతన జాతీయ విద్యా విధానం పేరుతో ప్రాథమిక విద్యను నీర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. భవిష్యత్తులో విద్యా రంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాలు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. తనను జిల్లా అధ్యక్షునిగా ఐదవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్న యుటిఎఫ్ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# ధ్రువోపాఖ్యానంపై ఉపన్యాసం

పులివెందుల రూరల్, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని గీతా మందిరంలో సోమవారం ధ్రువోపాఖ్యానంపై ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సాయంకాలం ఐదు గంటల నుండి ఆరు గంటల 30 నిమిషాల వరకు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ధ్రువోపాఖ్యానం ఉపన్యాస కార్యక్రమాలను మరియు ఏడు రోజులపాటు భాగవత సప్తహమ్ పేరిట వారం రోజులపాటు వివిధ ఘట్టాలపై ఉపన్యాసం కొనసాగించనున్నారని, శ్రీ మద్భగ గీత ధర్మ ప్రచార సమితి పులివెందులా వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనున్నది తెలియజేశారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విగ్నేష్‌కు ఉరిశిక్ష విధించాలి

## మహిళలకు ప్రభుత్వం భద్రత కల్పించాలి ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్లలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఐద్వా సంఘం మండల కమిటీ బీబీ అధ్యక్షతన విలేకరుల సమావేశం జరిగింది.ఈసందర్భంగా ఐద్వాసంఘం జిల్లా కార్యదర్శి షేక్ గౌసియాభేగం మాట్లాడుతూ బద్వేలు టౌన్ పరిధిలో దస్తగిరమ్మ విద్యార్థినిపై పెట్రోలు పోసి చంపడం చాలా అమానుషం అని వారు ఆవేదన వ్యక్తపరిచారు. దుర్మార్గానికి వడగట్టిన విగ్నేష్ లాంటి వాడిని వెంటనే ఉరితీయాలని వారు డిమాండ్ చేశారు. విగ్నేష్ లాంటి దుర్మార్గులని వెంటనే వేరి వారి అందరిని ప్రత్యేకంగా కౌన్సెలింగ్ కల్పించాలని వారు అన్నారు. దస్తగిరిమ్మ కుటుంబానికి ప్రభుత్వం వెంటనే ఆర్థికంగా, ఉద్యోగ పరంగా ఆదుకోవాలి వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ముందుబాబులకు బ్రాందీ షాపులు వదిలారని, కానీ బెల్టుషాపులు ప్రభుత్వం ప్రకటిస్తే పెద్దపోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మహిళలకు భద్రత ఉమ్మడి ప్రభుత్వం కల్పించాలని వారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థినీల జోలికి రాకుండా ప్రత్యేకంగా చట్టాలు తీసుకొని కఠినంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఐద్వాసంఘం పోరుమామిళ్ల మండల కార్యదర్శి బీబీ, కమిటీ సభ్యులు రంతున్నీ, ఓబులమ్మ, వెంకటలక్షుమ్మ, లక్ష్మమ్మ ఫాతిమా వెంకటమ్మ వెంకటలక్షుమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బాధితురాలికి న్యాయం చేయాలి

## నిందితుడిని కఠినంగా శిక్షించాలి : ఎస్ఎఫ్ఐ



కమలాపురం, మేజర్‌న్యూస్ : బద్వేలు లో మైనర్ బాలికను పెట్రోల్ పోసి నిపుపెట్టి బాలిక మృతి కి కారణం అయినా ప్రేమోన్మాది విఘ్నేష్ ను కఠినంగా శిక్షించాలని, భాదిత విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని కమలాపురం (ఏఎస్ఎఫ్) ఎస్ ఎఫ్ ఐ నాయకులు కోగటం షేక్ సాదిక్,సుబ్బారాయుడు డిమాండ్ చేసారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో మహిళల పై నిత్యం దాడులు,అత్యాచారాలు పెరిగి పోతున్నాయని అన్నారు.వీటిని అరికట్టడంలో పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అన్నారు.దేశంలో బలమైన చట్టాలు లేకపోవడంతో అనునిత్యం మహిళలు,విద్యార్థినిలు పై అనేక రూపాలలో దాడులు పెరిగి పోతున్నాయని అన్నారు.గతంలో నిర్భయ లాంటి చట్టాలు వున్న అవి కాగితాలకే పరిమితం అవుతున్నాయని అన్నారు.బద్వేలు లో జరిగిన సంఘటన సభ్య సమాజం సిగ్గు పడేలా వున్నదని అన్నారు.బాధితురాలు కుటుంబానికి 50 లక్షల రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని,ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,ప్రేమోన్మాది విఘ్నేష్ నీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో యాసడాన్, హేమంత్, శ్రీకాంత్, రెడ్డయ్య, ఇలియాజ్, నితీష్, రఘు, పాల్గొన్నారు.

# పట్టపగలు ఇంట్లో చోరీ

## రూ. 4.75 లక్షల నగదు అపహరణ

## 500 గ్రాముల బంగారం చోరీ





రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాయచోటి పట్టణం నడి బొడ్డున గునికుంట్ల రోడ్డులోని రామ మోహన్ అనే టీచర్ ఇంటిలో పట్టపగలు దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితుని కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గున్నికుంట రోడ్డులో నివాసమున్న రామ్మోహన్ రెడ్డి సంబేపల్లి మండలం శెట్టిపల్లి హైస్కూల్లో టీచర్‌గా పని చేస్తున్నారు. రామ్మోహన్ రెడ్డి భార్య సుభాషిని సంబేపల్లి మండలం ముటుకువాండ్ల పల్లెలోని ప్రైమరీ స్కూల్లో టీచర్ గా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం ఇంటికి తాళాలు వేసి స్కూళ్లకు వెళ్లినట్లు బాధితుడు తెలిపారు. సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వచ్చేసరికి తాళాలు తెరిచి ఉండడం చూసి అవాక్కయ్యారు. ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తెరిచి ఉండడం చూసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు ఆయన తెలిపారు. తన ఇంటిలోని సుమారు 500 గ్రాముల బంగారం, రు. 4.75 లక్షల డబ్బులు పోయినట్లు ఆయన తెలిపారు. అనంతరం అర్బన్ సీఐ చంద్రశేఖర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ఇంటిని పరిశీలించారు. ఏమేమి వస్తువులు పోయాయంటూ బాధితుని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వేలిముద్రల నిపుణులను పిలిపించి వేలి ముద్రలను సేకరించారు. డాగ్ స్క్వార్డును పిలిపించి తనిఖీలు చేశారు. ఈ సంఘటనపై అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పిఆర్‌టియు జిల్లా ప్రెసిడెంట్‌గా మూడే సూర్యుడు నాయక్



సుండుపల్లె మేజర్ న్యూస్ సుండుపల్లి మండలం రాయవరం గ్రామ పంచాయతీ జిల్లా పరిషత్ పాఠశాల నందు స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మూడే సూర్యుడు నాయక్‌ని అన్నమయ్య జిల్లా పిఆర్‌టియు అధ్యక్షుడిగా ఎన్నికైన శుభ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు అమృత నాయక్, పాఠశాల సిబ్బంది పూల మాలలు వేసి శాలవాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సూర్యుడు నాయక్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన పాఠశాల సిబ్బందికి వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు సంఘ శ్రేయోభిలాషులకు రాష్ట్ర అధ్యక్షులు మిట్ట కిష్టయ్యకి ప్రధాన కార్యదర్శులు గిరిప్రసాద్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులకు కరువు భత్యం 30% తగ్గకుండా, ఐఆర్ వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నాగరాజు నాయక్, రాజశేఖర్, ఆదినారాయణ, ఖలీమ్, జయరామరాజు, ధనలక్ష్మి, నాగపద్మజ రాణి, పద్మావతమ్మ, రామాదేవి, రవి, ధరణిష్, రిహానా, మంగమ్మ, పాల్గొన్నారు.

# గండికోట ప్రాజెక్ట్ ముంపు బాధితులకు రావాల్సిన సహాయం వెంటనే అందించాలి



జమ్మలమడుగు రూరల్, మేజర్‌న్యూస్: వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గండికోట ప్రాజెక్టు ముంపు భాదితులు చౌటిపల్లె గ్రామ ప్రజలకు ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయం పై వారికి న్యాయం చేయాలని కోరుతూ ఆర్డీవో ఆదిములం సాయిశ్రీకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్, డిఇఫ్ వై జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్, చౌటిపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులు అరెస్ట్

## వివాహేతర సంబంధం ఉందని అనుమానంతోనే హత్య..

## కురబలకోటలో నిందితుల అరెస్టు వివరాలు వెల్లడించిన డిఎస్పీ



మదనపల్లె క్రైమ్ న్యూస్ జిల్లాలో సంచలనం రేకెత్తించిన కురబలకోట కు చెందిన చింతకాయల వ్యాపారి వేంపల్లి ఖాదర్ భాషా హత్య కేసు నిందితులను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. హంతకుల అరెస్టుకు సంబంధించి మదనపల్లె డిఎస్పి కొండయ్య నాయుడు, రూరల్ సర్కిల్ సీఐ రమేష్, ముదివేడు ఎస్సై దిలీప్ కుమార్ మీడియాకు తెలిపిన వివరాలు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లె నియోజక వర్గంలోని కురబలకోటకు చెందిన నూర్ భాషా సులేమాన్ (44) గత 14 ఏళ్లుగా కువైట్ లో డ్రైవర్ గాపని చేస్తూ ఉన్నాడు. సులేమాన్ భార్య కురబలకోటలో ఉంటూ స్థానికంగా ఉన్న తన వ్యవసాయ భూమిని జీతగాడు వేంపల్లి ఖాదర్ బాషాతో వ్యవసాయ పనులు చేయించేది. సులేమాన్ భార్యతో ఖాదర్బాషా అక్రమ సంబంధం ఉందన్న పుకార్లు నడుస్తుండడంతో ఆగ్రహం పెంచుకున్న సులేమాన్ కురబలకోటలో ఉండే తన మేనల్లుడు కల్లూరి అబ్దుల్ రహీం అలియాస్ అబ్దుల్లా సాయంతో తన భార్యతో అక్రమ సంబంధం ఉందన్న పుకార్లకు స్వస్తి చెప్పాలని సులేమాన్ భార్య ద్వారా ఖాదర్ బాషా ను పని నుండి మానిపించాడు. అనంతరం కల్లూరు అబ్దుల్ రహీం పొలం పనులు చూసుకుంటూ వచ్చాడు. దీంతో జీవనోపాధిని కోల్పోయిన ఖాదర్ భాషా కడుపు మంటతో ఇటీవల అబ్దుల్ రహీమ్ ను స్థానిక బస్టాండ్ సెంటర్ దగ్గర అతని భార్య ముందే తిట్టాడు. దీంతో బంధువుల వద్ద పరువు పోయిందని కుట్ర పన్ని అబ్దుల్ రహీం అలియాస్ అబ్దుల్లా(26) అదే ఊరికి చెందిన తన స్నేహితుడు టేకుల పాలెం అరుణ్ కుమార్ 25తో కలిసి సులేమాన్ ఖాదర్ బాషా హత్యకు కుట్ర పన్ని పథకం వేకున్నారు. అనుకున్నట్లుగానే సులేమాన్ ఆదేశాలతో ఈనెల 18 రాత్రి 7 గంటల 45 నిమిషాలకు ఖాదర్ బాషా స్థానిక మసీదుకు నమాజ్ కు వెళ్లి వస్తుండగా మాట్లాడే పని ఉందని స్కూటీలో తోడుకొని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జికి సమీపంలోని డంపింగ్ యార్డ్ వద్దకు వచ్చి, అక్కడ ముందుగానే వెంట తెచ్చుకున్న కత్తులతో ఖాదర్ బాషా గొంతులో పొడిచి హత్య చేసి చంపి పరారయ్యారని డిఎస్పీ చెప్పారు. హత్య జరిగినట్లు సమాచారం రావడంతో వెళ్లి మృతదేహం పరిశీలించగా వేంపల్లి ఫకృద్దీన్ కొడుకు చింతకాయల వ్యాపారి ఖాదర్ బాషా హత్యకు గురైనట్లు నిర్ధారణకు రావడం జరిగిందన్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి, అన్నమయ్య చిల్ల ఎస్పీ, డిఎస్పీ కొండయ్య నాయుడు ఆదేశాలతో కేసు నమోదు చేసి విభిన్న కోణాల్లో లోతుగా దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు. దర్యాప్తులో హత్య చేసిన అనంతరం బైక్ లో వెళుతూ నిందితులు రోడ్డు ప్రమాదానికి గురై పోలీసులకు చిక్కడం జరిగిందన్నారు. అనంతరం వారిని విచారించగా హత్య కేసు ఉదంతం బయట పడిందని చెప్పారు. దీంతో నిద్దులను సోమవారం కృపలకోట వద్ద అరెస్టు చేశామని డిఎస్పి చెప్పారు. అంతకుల వద్ద కత్తులు స్వాధీనం చేసుకుని బయట నిసీజ్ చేశామన్నారు. అలాగే నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సీఐ రమేష్ ఎస్ఐ దిలీప్ కుమార్ సిబ్బందిని డిఎస్పీ అభినందించారు..

# కూటమి పాలనలో రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయి

## వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నాయకులు



పులివెందుల మేజర్‌న్యూస్ : కూటమి పాలనలో ఏపీలో మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోయాయని వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి దత్త వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డి లు అన్నారు. బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కనీస భరోసాను కూడా ఇవ్వలేకపోతోందని విమర్శించారు. మహిళలపై జరుగుతున్న దాడులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఇందుకేనా ప్రజలు మీకు ఓటు వేసిందని అడిగారు. రాష్ట్రంలో మహిళల పై దాడులు పెరిగిపోతుంటే హెూం మంత్రి అనిత వెటకారంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు.దిశ యాప్ ఉంటే అభాగ్యులకు న్యాయం జరిగేదని... కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే దిశ యాప్ ను పునరుద్ధరించాలని సాయి దత్త రామ్ లక్ష్మణ రెడ్డి లు కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జవాన్ కుటుంబాన్ని ఆదుకోవాలని

## సీఎం చంద్రబాబుకి ఎంపీ అవినాష్ రెడ్డి లేఖ



పులివెందుల, మేజర్‌న్యూస్ ఛత్తీస్‌గడ్‌లో నక్సల్స్ బాంబు దాడిలో అసువులుబాసిన వైయస్ఆర్ జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని పాపిరెడ్డి పల్లికి చెందిన జవాన్ రాజేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని సీఎం చంద్రబాబుకి వైయస్ఆర్‌సీపీ ఎంపీ అవినాష్ రెడ్డి లేఖ ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ముందుగా ఛత్తిస్ గడ్ లో మావోయిస్టుల అమర్చిన బాంబు పేలి వీరమరణం పొందిన జవాన్ రాజేష్ కి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి తెలియజేస్తూ పత్రికా ముఖంగా మాట్లాడుతూ రాజేష్ కుటంబానికి ఎక్స్‌గ్రేషియో ప్రకటించి, అతని సతీమణికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,రాజేష్‌కి ముగ్గురు చిన్న పిల్లలు ఉండటంతో మానవతా దృక్పథంతో కూటం ప్రభుత్వం స్పందించాలని అవినాష్ రెడ్డి వైయస్సార్సీపి తరఫున లేఖ ద్వారా వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ కుటుంబ సభ్యులు వైకాపా నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నగర ప్రజలకు ఉపయోగకరంగా ఎన్ ఎం వెబ్ సర్వీసులు



కడప సిటి మేజర్ న్యూస్: నగర ప్రజలకే కాకుండా జిల్లా వ్యాప్తంగా తక్కువ ఖర్చుతో అన్ని సేవలు చేయడం జరుగుతుందని ఎన్ ఎం వెడ్డింగ్ వెబ్ సంస్థ అధినేతలు మితాబ్ హుస్సేన్, సయ్యద్ నాసీర్ లు తెలిపారు సోమవారం స్థానిక రాజారెడ్డి వీధిలో ఉన్న వారి ఆఫీసులో వారు విలేకరులతో మాట్లాడారు వివాహాది శుభకా ర్యాలకు 2 లక్షల 75 వేలకు చెల్లిస్తే పూల అలంకరణ,క్యాటరింగ్, వీడియో గ్రఫి, ఫోటో గ్రఫీ, బాడుగ కార్లు,లెటింగ్ , షామియా నా,బ్రిందాల్ మేకప్, మెహందీ చేయబడుతుందని చెప్పారు అంతే కాకుండా ఫంక్షన్ హాళ్ళ కు డెకరేషన్, వీడియో, ఆల్బమ్ లతో పాటు క్యాటరింగ్ సౌకర్యం కూడా కలదని చెప్పారు కడప నగరంలో గతంలో ఎవరూ చేయని విధంగా మొదట ఇలాంటి సంస్థను స్థాపించింది తామేనని చెప్పారు తమ వద్ద రెండు రోజుల ముందే తమ పేర్లను నమోదు చేసుకుని 30% డబ్బు చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ చేసుకో వాలని కోరారు కస్టమర్లు కేవలం డబ్బు చెల్లించి పోతే మీకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శుభకార్యం అయి పోయేంత వరకు తమ సిబ్బంది పని చేస్తుందని చెప్పారు ప్రస్తుతం రూ 2 లక్షల 75 వేలు భోజనం ఖర్చు కే సరి పోతుందని అలాంటిది తాము అన్ని రకాల సేవలు అంది స్తామని చెప్పారు ఒక సారి రాజా రెడ్డి వీధి కృపా చర్చి పక్కన ఉన్న తమ ఆఫీసును సంప్రదించాలని కోరారు

# యూటీఎఫ్ కడప జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా విజయ కుమార్, మహేష్ బాబు



కడప ఎడ్యుకేషన్ మేజర్న్యూస్: వైఎస్ఆర్ కడప జిల్లా యూటీఎఫ్ నూతన కమిటీని ఆదివారం కడప పట్టణంలోని యుటి ఎఫ్ భవన్లో జరిగిన జిల్లా స్వర్ణోత్సవ మహాస భలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఎన్.నాగా ర్జున రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా మాద న విజయ కుమార్, సహాధ్యక్షులు గా వై.రవికుమార్, డి.సుజాత రాణి, ప్రధాన కార్యదర్శిగా పాలెం మహేష్ బాబు, ట్రెజరర్ గా కె.నరసింహా రావు , కార్యద ర్శులుగా చెరుకూరి శ్రీనివాసులు, డి.వి.రవీంద్రుడు, కె.చెన్నయ్య, సి.వి.రమణ, ఎస్.ఏజాస్ అహ్మద్, వి.మురళీకృష్ణ, ఎల్.చంద్ర ఓబుల్ రెడ్డి, ఎ.శ్రీనివాసులు,బి.ప్రసన్న లక్ష్మి, టి.శివ ప్రసాద్, ఈరి బాల జోజి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలెం మహేష్ బాబు, మాదన విజయకుమార్, డి.రూతు ఆరోగ్య మేరీ, ఎస్.ఓబుల్ రెడ్డి, డి.కృష్ణారెడ్డి ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం.ప్రభాకర్, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎ.డి. దేవదత్తం, టి.వి.రమణ, జి.రవిశంకర్, ఎస్.ఫయాజుద్దీన్, ఎం.మేరి ప్రసన్న లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నవ కోటేశ్వరరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించగా మరో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా పరిశీలకులుగా వ్యవహరిం చారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష,ప్రధాన కార్యద ర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తామని, నూతన జాతీయ విద్యా విధానం అమలు పేరుతో పాలకులు ప్రణాళికాబద్ధంగా విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోగా ఉన్న హక్కులను కాలరాస్తున్నారని ఆరోపించారు. పాలకులు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యా యులను కూడగట్టి ఉద్యమాలు చేపడతామని తెలిపారు. సిపిఎస్, జిపిఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు విషయంలో పాలకులు ఇచ్చిన మాట తప్పారన్నారు. పాత పెన్షన్ సాధన కోసం, ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు

### నగర కమిషనర్ మనోజ్ రెడ్డి




కడప, కార్పొరేషన్, మేజర్న్యూస్ : ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రధాన ఉద్దేశ్యమని నగర కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కడప నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నగరపాలక శాఖ అధిపతిలో మరియు అధికారులతో కలిసి నిర్వహించారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి మొత్తం 23 అర్జీలు అందుకున్నారు. ఇందులో ఇంజనీరింగ్ విభాగంకు సంబంధించి అర్జీలు 10 వచ్చాయని, టౌన్ ప్లానింగ్ విభాగం యొక్క అర్జీలు 8 వచ్చాయని, రెవెన్యూ విభాగం యొక్క అర్జీలు మూడు వచ్చాయని, హెల్త్ విభాగం యొక్క అర్జీ ఒకటి వచ్చాయని, యూపీఏ విభాగం యొక్క అర్జీలు ఒకటి వచ్చిందని వచ్చినటువంటి అర్జీలు అన్నిటిని కూడా శాఖాధిపతులు సకాలంలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని శాఖాధిపతులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎన్ మనోజ్ రెడ్డి గారు అదనపు కమిషనర్ కే రాకేష్ చంద్రం గారు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ చంద్రశేఖర్ గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి గారు మరియు నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలి

### జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు



కడప క్రైం, మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” కార్యక్రమం జరిగింది. ప్రజల నుండి నేరుగా జిల్లా ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను ముఖాముఖి మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను “ప్రజా సమస్యల పరిష్కార వేదిక” ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు.

# సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ముందుకు సాగుదాం

### జిల్లా కన్వీనర్ రాజేంద్రప్రసాద్



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్: భారతదేశం స్వాతంత్ర సమరంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఆజాద్ హింద్ ఫౌండేషన్ 81 వ వార్షికోత్సవ సందర్భంగా కడప నగరం కాగితలపెంట కార్యాలయం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏఐఎస్ బి జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ 1943 అక్టోబర్ 21 న మొదటి భారత ప్రభుత్వం ఏర్పడిన రోజు అని వారు పేర్కొన్నారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ నాయకత్వం లో స్వాతంత్ర భారతదేశం గా ఆజాద్ హింద్ ప్రభుత్వం ను ప్రకటించిన రోజు గా వారు తెలిపారు. నేతాజీ జీవిత కాలం భారతదేశ విముక్తి కై పోరాడిన వ్యక్తి అని వారు కొనియాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ లు కూడా సుభాష్ చంద్రబోస్ ఆశయలాకై పాటుపడేలా కృషి చేయాలనీ వారు కోరారు. కడప నగరం లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ను ఏర్పాటు చేసి నేతాజీ సర్కిల్ అని నామకరణం చేయాలనీ అయన డిమాండ్ చేశారు. కడప నాగరి కరణ సుందరి కరణ లో భాగంగా ప్రధాన సర్కిల్ ల లో అనేక విగ్రహాలు ఏర్పాటు చేశారు కానీ దేశానికి స్వాతంత్రం రావడానికి కారుకులైన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఎప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, కడప మేయర్, కడప శాసనసభ్యురాలు నేతాజీ విగ్రహ ఏర్పాటు విషయం లో చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు అజ్మతుల్లా, చరణ్, పయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వాది విద్వాన్ విశ్వం

### ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



కడప కల్చరల్, మేజర్న్యూస్: ఆదర్శ రచయితగా, ఆధునిక కవిగా, పం డితునిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా,గొప్ప మానవతా వాదిగా సుప్రసిద్ధులైన విద్వాన్ విశ్వం ఆవేశం లేని ఆధునిక వాదిగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కడప రాజీవ్ కల్చరల్ క్లబ్బులో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం వారు విద్వాన్ విశ్వం గారి110వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమా లవేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ కొందరి కవుల కావ్యాల్లో నడక ను,మరికొందరి కవుల్లో ప్రా సను చూడవచ్చు గాని విశ్వం పెన్నేటి పాటలో ఆవేదనను అర్థం చేసుకోవ చ్చునని, ఆయన విరి కన్య (కావ్యం) ఆత్మసాక్షి (కవిత్వం) ప్రేమించెను (నవల)తో పాటు అనేక కావ్యాలను, వచన రచనలను మరెన్నో అనువా దాలను చేశారన్నారు . ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య మాట్లాడుతూ విశ్వం రాయలసీమ ఔన్నత్యాన్ని కీర్తిస్తూనే పెన్నా తీరం ఇసుక ఎడారి అయిందని, పీనుగలకి, నక్కలకి, గుడ్ల గూబలకి నివాసమైందని ఆవేదనే వ్యక్తం చేశారని, సీమలో నాటి పరిస్థితుల్ని పెన్నేటి పాటగా రాసిన వైనం ప్రతి ఒక్కరిని కదిలిస్తుందని అన్నారు. విశ్రాంత అధ్యాపకులు, కవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ రాయలసీమ వాసి అయిన విశ్వం రాసిన పెన్నేటి పాట కావ్యాన్ని తెలంగాణ రచయితల సంఘం వారు ప్రచురించడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమం లో కళాకారులు ఏవీఎస్ రాజు, బాల ఓబయ్య పాల్గొన్నారు.